అనంతపురం/శ్రీ సత్యసాయి వార్త

తెలుగు జాతీయ దినపత్రిక

గురువారం 04 డిసెంబర్ 2025 పేజీలు : 04

ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీల పరిష్కారం చేయాలి

- గ్రీవెన్స్ సరైన విధంగా పరిష్కరించని అధికారులపై చర్యలు తీసుకోవాలి
- సీఎం నారా చంద్రబాబు నాయుడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంపై ప్రత్యేక దృష్టి పెట్టారు
- రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్

సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి పయ్యావుల కేశవ్, జిల్లా కలెక్టర్ ఓ .ఆనంద్

అనంతపురం కలెక్టరేట్ డిసెంబర్ 03 ప్రభాతవార్త

ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వచ్చిన అర్జీల పరిష్కారాన్ని మరింత మెరుగు పరచాలని రాష్ట్ర ఆర్థిక , ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో బుధవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంపై ఆయా శాఖల జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ తో కలిసి రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ ఏ.మలోల, ఆర్డీఓ కేశవ నాయుడు, కేఆర్సిసి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ తిప్పేనాయక్, డిఎస్పీ మహబూబ్ భాష, హౌసింగ్ పిడి శైలజ, డ్వామా పిడి సలీమ్ భాష, బిసి వెల్ఫేర్ డిడి ఖుష్బూ కొఠారి, జడ్పి డిప్యూటీ సిఈఓ రామసుబ్బయ్య, డిపిఓ నాగరాజునాయుడు, డీఎస్ఓ వెంకటేశ్వర్లు, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం కోసం తీసుకుంటున్న చర్యలు, వచ్చిన అర్జీల వివరాలు, పరిష్కారం చేసిన అర్జీలకు సంబంధించిన వివరాలను సమగ్రంగా వివరించారు. పీజీఆర్ఎస్ కు వచ్చిన అర్జీదారుడి అర్జీని కంప్యూటర్ పెట్టుకొని వారు ఏ సమస్య మీద వచ్చారు అనేది వివరించి, అనంతరం గ్రీవెన్స్ నమోదు చేసుకుని అర్జీలు తీసుకుంటున్నామని, ఈ సందర్భంగా యాదృచ్ఛికంగా పలు పీజీఆర్ఎస్ అర్జీల పరిష్కారాన్ని మంత్రి పయ్యావుల కేశవ్ తనిఖీ చేసి ఫోన్ ద్వారా అర్జీదారులతో మాట్లాడారు. మీ అర్జీకి సరైన పరిష్కారం చూపారా, మీరు సంతృప్తిగా ఉన్నారా అంటూ ఆరా తీసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ పిజిఆర్ఎస్ ఇంప్రూవ్ అయితేనే ప్రభుత్వ ఇమేజ్ పెరుగుతుందన్నారు. గ్రీవెన్స్ సరైన విధంగా పరిష్కరించని అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రీవెన్స్ ఫిర్యాదులను అర్థరహితంగా పరిష్కరించరాదన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంపై క్షేత్రస్థాయిలో అర్జీదారులకు నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్న వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. క్షేత్రస్థాయి అధికారుల పనితీరుపై జిల్లా కలెక్టర్ ప్రతి వారం సమీక్ష నిర్వహించాలన్నారు. జిల్లా కలెక్టర్ కు ఇచ్చిన గ్రీవెన్స్ పరిష్కారం కాకపోతే చెడ్డ పేరు వస్తుందని, కింది వారికి అర్జీల పరిష్కారంలో ఉన్న సీరియస్ నెస్ అర్థమయ్యేలా తెలియజేయాలన్నారు. ప్రభుత్వంపై నమ్మకం పోకుండా అర్జీల పరిష్కారం నాణ్యతగా జరగాలన్నారు. గ్రీవెన్స్ పరిష్కరించాక ఆడిట్ చేయాలని, ఆడిట్ అయిపోయినవి కూడా యాదృచ్ఛికంగా మంత్రి తనిఖీ చేశారు. అర్జీల పరిష్కారంపై జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించాలని, పరిధిలో పరిష్కారంపై ప్రత్యేక డ్రైవ్ పెట్టాలని అధికారులను ఆదేశించారు, ఈ సందర్భంగా ఎన్ని అర్జీలు వచ్చాయి, ఎన్ని పరిష్కారం చేశారు, ఎన్ని పెండింగ్ ఉన్నాయి, తదితర అంశాలపై సమీక్ష చేశారు.

రైతులకు అండగా కూటమి ప్రభుత్వం

- రైతన్నా.. మీకోసంలో ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు - మరో పదేళ్లపాటు చంద్రబాబు నాయుడే ముఖ్యమంత్రి
- కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలతో నాణ్యమైన రాయి ఉన్నచోటే క్వారీలకు గనుల శాఖ అనుమతులు - వైన్ షాపులతో సంబంధం లేదు

రైతన్న మీకోసం కార్యక్రమంలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే సురేంద్రబాబు

రైతు సమస్యలపై వినతి పత్రాలు స్వీకరిస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం(శెట్టూరు), డిసెంబర్ 3 ప్రభాతవార్త

రైతులకు వ్యవసాయ అధికారులు అందుబాటులో ఉండి పంటల సాగులో అవసరమైన సూచనలు సలహాలతో పాటు ప్రభుత్వ పథకాలను రైతులకు అందించడంలో కృషి చేయాలని, పంటల దిగుబడులు సాధించడంలో తోడుగా నిలవాలని కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు సూచించారు. బుధవారం శెట్టూరు మండల పరిధిలోని చిన్నంపల్లి గ్రామంలో రైతన్న మీకోసం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం రైతు సమస్యలను పట్టించుకోలేదని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అధికారుల్లో మార్పు వచ్చిందని, రైతులకు, ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరిస్తున్నారని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పేర్కొన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రైతులకు అండగా నిలబడి, అవసరమైన వ్యవసాయ పరికరాలు, డ్రిప్పు, స్పింక్లర్లు, పైపులు సబ్సిడీ ద్వారా అందిస్తోందని, ఇప్పటికే రెండు విడతలు రైతుల ఖాతాల్లోకి అన్నదాత సుఖీభవ నగదు జమ చేయడం జరిగిందని, ప్రతి రైతులు సంతోషంగా ఉంటేనే రాష్ట్రం బాగుంటుందని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేంద్ర ప్రభుత్వం సహకారంతో అరటి రైతులను ఆదుకునేందుకు కృషి చేస్తున్నారన్నారు. నాణ్యమైన విత్తనాలు అందించే చిన్న పరిశ్రమ ఏర్పాటు చేయడానికి గ్రామానికి చెందిన తిమ్మక్క అనే మహిళా రైతుకు బ్యాంకు ద్వారా లోన్ ఇప్పిస్తామని, తన వంతుగా 50 వేల రూపాయలు అందిస్తానని హామీ ఇచ్చారు. బీటీపీ ప్రాజెక్టు కూడా ముఖ్యమంత్రి పూర్తి చేస్తామని అసెంబ్లీలో ప్రకటించారని, వైసీపీ నాయకులు తిరిగి అధికారంలోకి వస్తామని కలలు కంటున్నారని మరో పదేళ్ల పాటు చంద్రబాబు నాయుడే ముఖ్యమంత్రి అవుతారని అన్నారు. గ్రామానికి రహదారి, గ్రామంలో ఓవర్ హెడ్ ట్యాంక్ ఏర్పాటు, డ్రైనేజి కాలువలు నిర్మిస్తామని, గ్రామంలో బోరుకు మోటారు లేకపోవడంతో తాగునీటికి ఇబ్బంది ఉందని గ్రామస్థులు చెప్పగా వారంలోగా మోటారు వేయించి నీటికి ఇబ్బంది లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు కొందరు అవగాహన లేని వ్యక్తులు అనవసరపు, అసత్య ఆరోపణలు చేస్తున్నారని, ఎక్కడైనా పెద్ద ప్రాజెక్టులకు కంకర కోసం కేంద్ర ప్రభుత్వ ఆదేశాలతో గనుల శాఖ క్వారీల ఏర్పాటుకు అనుమతులు ఇస్తారని తెలిపారని రెస్పెక్ట్ విమర్శలకు పరోక్షంగా సమాధానం ఇచ్చారు. వైన్ షాపుల గురించి మాట్లాడుతూ వైన్ షాపులలో ఒక్క రూపాయి కూడా సంబంధం లేదని, ఎవరైతే షాపు ఓనర్లు ఉన్నారో వారే నిర్వహించుకుంటున్నారన్నారు. అనంతరం రైతన్న మీకోసం సమస్యల పరిష్కార వేదికలో ప్రజలు ఇచ్చిన వినతి పత్రాలను స్వీకరించారు. ప్రజల సమస్యలను పరితకట్టిన పరిష్కరించాలని ఆదేశించారు. అంతకుముందు గ్రామస్తులు ఎమ్మెల్యే సురేంద్ర బాబుకు ఘనస్వాగతం పలికారు. స్థానిక శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ వసంత బాబు, మండల కన్వీనర్ టి ఆర్ తిప్పేస్వామి, రామరాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ బోయ లక్ష్మీదేవి రమేష్ ,టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నూతన విద్యుత్ సబ్‌స్టేషన్,సిసి రోడ్లును ప్రారంభించిన ఎమ్మెల్యే

- తోపుదుర్తి గ్రామాభివృద్ధి తెదేపా పాలనలోనే ఎమ్మెల్యే పరిటాల సునీత

విద్యుత్ సబ్ స్టేషన్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

ఆత్మకూరు డిసెంబర్ 3 ప్రభాతవార్త

మండల పరిధిలోని తోపుదుర్తి గ్రామంలో నూతనంగా 2.72 కోట్లుతో విద్యుత్ సబ్ స్టేషన్,సిసిరోడ్లు 60 లక్షలతో నిర్మించిన వాటిని బుధవారం స్థానిక ఎమ్మెల్యే పరిటాల సునీత మండల తెదేపా నాయకులు, కార్యకర్తలు, అధికారుల సమక్షంలో ఘనంగా ప్రారంభించారు.అభివృద్ధి పనులను ప్రారంభించడానికి తోపుదుర్తి గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే పరిటాల సునీతకు గ్రామ ప్రజలు,నాయకులు,కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ తోపుదుర్తి గ్రామం అభివృద్ధి జరిగిదంటే ఒక తెలుగుదేశం పాలనలోనేనని,మాజీ ఎమ్మెల్యే తన స్వంత గ్రామాభివృద్ధి చేయలేని అసమర్థుడని,కోతలు తప్ప చేతుల్లో అభివృద్ధి ఎక్కడ చూపించని వ్యక్తిని తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు.మంత్రిగా ఉండే సమయంలో గ్రామంలో పర్యటించనప్పుడు గ్రామ చెరువులు నీటితో నిండి ఉన్నాయని,పంటలు సాగు చేయాలంటే విద్యుత్ సమస్య ఉండేదని గుర్తు చేశారు.ఈ సమస్యను అధికమించడానికి అప్పటి తెదేపా ప్రభుత్వంలోనే విద్యుత్ సబ్ స్టేషన్‌ను మంజూరు చేయించామన్నారు. ప్రభుత్వం మారడంతో పనులు జరుగలేదని తెలిపారు.గత ప్రభుత్వంలో ఎమ్మెల్యేగా గెలిసిన వ్యక్తి తెదేపా పాలనలో మంజూరైన ఏ ఒక్క అభివృద్ధి పని పూర్తి చేయని దద్దమ్మని,కమీషన్లకు పాల్పడిన వ్యక్తిని మండిపడ్డారు.ఇక్కడి రైతులు లోఓల్టేజ్‌తో తీవ్ర ఇబ్బంది పడుతున్నారని గుర్తించి గ్రామంలో 2.కోట్ల 72 లక్షలతో 33/11కె.వి విద్యుత్ సబ్‌స్టేషన్‌ను, గ్రామంలో 60 లక్షలతో సిమెంట్ రోడ్లను నిర్మించిన ఘనత తెదేప ప్రభుత్వానిదని పేర్కొన్నారు.ఈ విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణంతో తోపుదుర్తి,వేపచెర్ల,పాలచెర్ల గ్రామాల్లోని 2 వేల మంది ప్రజలకు,రైతులకు ఉపయోగంగా ఉంటుందన్నారు.తోపుదుర్తి గ్రామంలో 24 గంటల ఫీడర్,తోపదుర్తి వ్యవసాయ ఫీడర్ అందుబాటులో ఉంటుందని తెలిపారు.24 గంటల కరెంట్‌తో గ్రామల్లో కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేసుకొని ఆర్థికాభివృద్ధి చెందుటకు అవకాశం ఉంటుందన్నారు.అధికారులు పార్టీల అతీతంగా ప్రతి ఒక్కరికి అందరికి సంక్షేమ పథకాలు అందించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో తెదేపా మండల ఇంఛార్జ్ ధర్మవరపు బాలాజీ,విద్యుత్‌శాఖ ఎస్‌సి శేశాద్రిశేఖర్,ఏడి రవిశంకర్,డిఈ రమేష్‌బాబు, ఎంపిడిఓ లక్ష్మినరసింహులు,వ్యవసాయాధికారి విజయ్‌కుమార్, డిప్యూటి ఎంపిడిఓ సాధిక్‌వలి,హిందూపురం పార్లమెంట్ అధికార ప్రతినిధి శశాంక్‌చౌదరి, నియోజకవర్గ వాల్మీకీ సాధికారత కమిటీ అధ్యక్షుడు కందుల ఓబుళపతి, ఆత్మకూరు హైస్కూల్ విద్యా కమిటీ అధ్యక్షుడు మండల బొమ్మయ్య, మండల నాయకులు మండల అక్కులప్ప,నరసింహచౌదరి, అక్కులప్ప, రామదాసు,ఆదెప్ప,బాబా,పూల ఓబుళపతి,సూరి,బుట్టారు సుధాకర్, పి.యలేరు లోకనాథ్‌రెడ్డి,పి.యాలేరు బూత్ కమిటీ సభ్యురాలు జయశీల మండల తెదేపా నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

మంత్రి సవితమ్మ చేతుల మీదుగా...

II మందికి సీఎం సహాయనిధి చెక్కులు

చెక్కులు పంపిణీ చేస్తున్న మంత్రి సవితమ్మ

గోరంట్ల, డిసెంబర్ 2 ప్రభాతవార్త

మంత్రి సవితమ్మ చొరవతో ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు మంజూరైన చెక్కులను బుధవారం మంత్రి సవితమ్మ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ కన్వీనర్ బాలకృష్ణచౌదరి, మండల టిడిపి నేత నిమ్మల శ్రీధర్ సమక్షంలో మంత్రి సవితమ్మ మండలంలోని బూదిలివాండ్లపల్లి నారాయణస్వామికి 58,671 రూపాయలు, బి కొత్తపల్లి తండాకు చెందిన శాంతికి 30,028, రెడ్డిచెరువుకట్ట తలారి నరసింహప్పకు 21,883, గోరంట్లకు చెందిన వడ్డీ రంగమ్మకు 31,084, గోరంట్లకు చెందిన బొబ్బిలి హేమసుందర్‌కు 1,43,255, కమ్మవారిపల్లి గొల్ల వర్షినికి 20,395, మల్లాపల్లి ప్రసన్నకు 50,000, గోరంట్ల అబీదకు 42,506, గోరంట్ల మంగళ పద్మనాభంకు 75,796, గంగంపల్లి బాబ్జీనాయక్‌కు 25,530, గంగంపల్లితాండ కృష్ణనాయక్‌కు 25 వేల రూపాయల చెక్కులను మంత్రి సవితమ్మ బాధిత కుటుంబీకులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉమర్‌ఖాన్, రోహిత్, నరేష్‌యాదవ్, కురువ మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు.

వేలల్లో జనన ధృవీకరణ పత్రాల అవకతవకలు

- 1500 ఓటీపీలు ఒకేసారి సెక్రెటరీ లాగిన్‌కు రావడంతో గోల్‌మాల్ గుట్టు బట్టబయలు
- 3,984 బర్త్ సర్టిఫికెట్లు కొమరేపల్లి గ్రామ సచివాలయంలో లాగిన్‌లో జారీ
- కార్యదర్శి లాగిన్, పాస్‌వర్డ్‌ను హ్యాక్ చేశారా..?
- రిజిష్టర్ చేయకుండానే ఇన్ని వేల సర్టిఫికెట్లా..?
- స్టాటిస్టికల్ అధికారి ఆకస్మిక తనిఖీలో వెల్లడైన నిజాలను ఉన్నతాధికారులకు నివేదిక
- డిఎం అండ్ హెచ్ఓ డిపిఓకు నివేదిక

సచివాలయంలో స్టిటిస్టకల్ ఆఫీసర్ తనిఖీ చేస్తున్న దృశ్యం

అగళి, డిసెంబర్ 3 ప్రభాతవార్త

అగళి మండలంలో బోగస్ బర్త్ సర్టిఫికెట్ల విషయం కలకలం రేపింది. కొమరేపల్లి సరివాలయం కార్యదర్శి లాగిన్ ద్వారా వేలాది బర్త్ సర్టిఫికెటట్లను దొంగిలించారు. జనన ధృవీకరణ పత్రాలను పొందాలంటే సచివాలయంలో రిజిస్ట్రార్ చ ఏసుకోవాలి రిజిస్ట్రార్ చేయకుండానే వేలాది సర్టిఫికెట్లు తీసుకున్నట్లు తెలుస్తోంది. 3984 సర్టిఫికెట్లను దొంగగా తీసుకున్న అనంతరం మరో 129 బర్త్ సర్టిఫికెట్లు పొందడానికి లాగిన్‌లో సిద్ధంగా ఉన్నాయి. నేను రిజిస్ట్రర్ చేయలేదు, లాగిఇన్‌కు ఎలా వచ్చాయి, ఓటిపిలు ఎలా వచ్చాయి అని ప్రస్తుతం ఉన్న కార్యదర్శి నివ్వెర బోయారు. సెప్టెంబర్ 14, 2025కు ముందు ఆ సచివాలయం ద్వారా వేలల్లో బర్త్ సర్టిఫికెట్లను బోగస్‌గా తీసుకున్నారు. సెప్టెంబర్ 14, 2025న మహేష్ అనే కార్యదర్శి లాగిన్ తీసుకోగా అతను రిజిస్ట్రార్ చేయకున్నా లాగిన్ రావడం, ఓటిపిలు రావడం చూసి ఆశ్చర్య పోయారు. 9-9, 2025లో వినయ్‌కుమార్ గుప్తా జనన ధృవీకరఫత్రం తీసుకున్నారు. ఆశిష్ గుప్తా అనే వారు ఈ బోగస్ సర్టిఫికెట్ల విషయమై రిజిస్ట్రార్ ఆఫ్ బర్త్ అండ్ డెట్ విజయవాడ శాఖ అధికారి ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు మేరకుక ఉన్నతాధికారులు జిల్లా అధికారులకు ఈ విషయమై సమగ్రంగా పరిశీలించి సమాచారం ఇవ్వాలని, నివేదిక పంపాలని అధికారులకు ఆర్డర్‌జారీ చేశారు. జిల్లా జనన మరణ రిజిస్ట్రార్ చీఫ్ డి అండ్ అండ్ హెచ్ఓ ఫైరోజా బేగం జనన మరణ స్టాటిటికల్ ఆఫీసర్ కలాదర్ డిప్యూటీ స్టాటిస్టికల్ ఆఫీసర్ రాజేంద్ర ప్రసాద్, అసిస్టెంట్ స్టాటిస్టికల్ ఆఫీసర్ సూర్యనారాయణకు ఉన్నతాధికారుల నుంచి సమాచారం అందడంతో అగళి మండలంలోని కొమరేపల్లి సచివాలయాన్ని సందర్శించి రికార్డులను పరిశీలించారు. విషయాలను ప్రస్తుతం ఉన్న కార్యదర్శి మహేష్ ద్వారా అడిగి తెలుసుకున్నారు. గతంలో రాజునాయక్, వరదరాజు, పోతులయ్య, రాజు, ఫణిరాజు, అశోక్, రమ్యలు ఇక్కడ కార్యదర్శిలుగా పని చేశారని, ఆ కార్యదర్శిలను గురించి ఆరాతీశారు. పంచాయితీ కార్యదర్శి లాగిన్ ఎంత మంది దగ్గర ఉందో విచారణ అధికారులు తెలుసుకుంటున్నారు. ఈ లాగిన్ ద్వారా అండమాన్ నికోబార్ రాష్ట్రానికి ఇతర జిల్లాలకు, ఇరత రాష్ట్రాలకు సైతం జనన ధృవీకరణ పత్రాలను దొంగగా తీసుకున్నారు. ఒకేరోజు 1500 బర్త్ సర్టిఫికెట్లకు లాగిన్ ఓటిపిలు వచ్చినట్లు తెలుస్తోంది. సెప్టెంబర్ 14, 2025 ఈ విషయం రాష్ట్రస్థాయి అదికారులకు ఫిర్యాదులు వెళ్లడం డిఎం అండ్ హెచ్ఓ లాగిన్ అవడంతో దొంగ సరిర్టిఫికెట్లు లాగిన్ మార్చి రెండు రోజుల్లో చెక్ పెట్టారు. మహేష్ కార్యదర్శి పదవీ బాధ్యతలు చేపట్టి లాగిన్ పొందిన తర్వాత 129 బర్త్ సర్టిఫికెట్లకు అనుమతి కోసం ఓటిపిలు రాగా వాటిని కార్యదర్శి యాక్సెప్ట్ కాలేదు. మహేష్ కార్యదర్శి అయిన తర్వాత ఒకే ఒక్కరికి బర్త్ సర్టిఫికెట్‌ను మంజూరు చేశారు. లాగిన్ మార్చడంతో కత అడ్డం తిరిగి. సదరు విషయమై జిల్లా స్టాటిస్టికల్ అధికారి కలాదర్, డిఎం అండ్ హెచ్ఓ రిపోర్టును సిద్ధం చేసి ఉన్నతాధికారులకు పంపినట్లు తెలిపారు. ఈ బోగస్ సర్టిఫికెట్ల తతంగాన్ని ఎవరు చేశారో.. ఎలా చేశారో.. ఈ లాగిన్ ఎంత మంది పొందారు, ఎందరు కార్యదర్శిలు తీసుకున్నారో, ఈ బోగస్ సర్టిఫికెట్లు ఏ జిల్లాకు ఏ రాష్ట్రానికి మార్చారో మొత్తం విషయాన్ని బయట పెడతామని భశిష్యత్తులో ఇలాంటి అవకతవకలు కాకుండా, బోగస్ షర్టిఫికెటుట్ల జారీ చేయకుండా చర్యలు తీసుకుంటామిన మండలంలోని అన్ని సచివాలయాల్లో ప్రస్తుతం విచారణ కొనసాగిస్తున్నామని, ఈ విచారణలో ఎంపిడిఓ గంగాధర్ సైతం పాల్గొన్నారుట్ల తెలిపారు.

ఇప్పటివరకు దాదాపు 50,000 పైగా అర్జీలు

- అందులో 35,000 దాకా పరిష్కారం చేశాం: ప్రెస్ మీట్ లో మంత్రివర్యులు పయ్యావుల కేశవ్

మాట్లాడుతున్న మంత్రి పయ్యావుల కేశవ్

అనంతపురం కలెక్టరేట్ నవంబర్ 3 ప్రభాతవార్త

అధికారులతో సమీక్ష అనంతరం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జిల్లాలో ప్రజలు సంబంధిత అధికారులకు, జిల్లా యంత్రాంగానికి, రాజకీయ వ్యవస్థకు వస్తున్నటువంటి ఫిర్యాదుల మీద, ఫిర్యాదులని పరిష్కారం చేయడానికి ఏ రకమైనటువంటి చర్యలు తీసుకుంటున్నారు అనే దాని మీద బుధవారం సుదీర్ఘంగా అధికారులతో సమీక్ష చేయడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజా సమస్యల పరిష్కార వేదికని సమర్థవంతంగా వినియోగించుకోవాలని చెప్పి ప్రజల్ని కోరడం జరిగిందని, దాని మీద ప్రజలు పెద్ద ఎత్తున ప్రభుత్వానికి వివిధ స్థాయిల్లో అర్జీలు, దరఖాస్తులు ఇవ్వడం జరుగుతోందన్నారు. వాటిని క్షేత్రస్థాయిలో ఏ రకంగా పరిష్కారం చేస్తున్నారు అనేదానిపై సమీక్ష ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఇప్పటివరకు పిజిఆర్ఎస్ ద్వారా దాదాపు 50,000 పైగా అర్జీలు రావడం జరిగిందని, అందులో 35,000 దాకా ఇప్పటికీ పరిష్కారం చేశామన్నారు. ఇప్పటివరకు పరిష్కారం కానటువంటివి కూడా అయినట్టుగా చూపించడం లాంటివి జరుగుతా ఉంటే, ముఖ్యమంత్రి మూడు అంచెల వ్యవస్థని, నాలుగు అంచెల వ్యవస్థని ఏర్పాటు చేద్దాం అనే దానిపై ఇప్పటికీ చెక్ పెట్టారన్నారు. ఏదైనా ఒక అధికారి, తనకు వచ్చినటువంటి ఫిర్యాదుని పరిష్కరించబడిందని కారణాలు చెప్పి క్లోజ్ చేస్తే, జిల్లాలో ఉన్నటువంటి ప్రీ ఆడిట్ టీం దగ్గర నుంచి, కాల్ సెంటర్ దగ్గర నుంచి ప్రతి ఫిర్యాదు మీద ఫిర్యాదుదారుడికి ఫోన్ వెళ్తుందని, ఆ సమస్య పరిష్కారం చేయబడిందా లేదా అనేటువంటిది కనుక్కోవడం జరుగుతుందని, ఆ సమస్య పరిష్కారం చేయబడలేదని అంటే, దాన్ని తిరిగి అదే పరిష్కారాన్ని ఓపెన్ చేసి ఆ అధికారికి కూడా దాన్ని ఫార్వర్డ్ చేయడం జరుగుతుందన్నారు. ఒక స్థాయిలో ఇచ్చిన అర్జీ, అతని స్థాయి ఉన్నంత మేరకు పరిష్కారం చేసి అతను క్లోజ్ చేసినప్పుడు సమస్య పరిష్కారం కాలేదు కానీ అతని బాధ్యత తీరిపోయిందని చెబుతున్నారన్నారు. ఎక్కువగా సమస్యలు రెవెన్యూ, పోలీస్ మీద వస్తున్నాయని, 50 శాతం దాకా ఈ రెండు వ్యవస్థల్లోనూ అర్జీలు వస్తున్నాయని, మరింత లోతుగా అవగాహన చేసుకోవడం కోసం సమీక్ష నిర్వహించామని, దీనిపై జిల్లా కలెక్టర్ ని సమీక్ష చేయమని చెప్పామని, మేము కూడా ఎప్పుడు అవకాశం కుదిరితే అప్పుడు దాని మీద రివ్యూలు చేసి, గ్రీవెన్స్ పరిష్కారాన్ని పెంచాలనుకుంటున్నామన్నారు. గ్రీవెన్స్ పరిష్కరించాలని ముఖ్యమంత్రి ఆదేశాలు ఇచ్చారని, వాటి పరిష్కారానికి అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలో టాప్ ప్రయారిటీ గ్రీవెన్స్ రెడ్రెసల్ మెకానిజం మీద కూడా దృష్టి పెట్టడం జరుగుతుందని, తమ ప్రభుత్వం బాధ్యతతో, చిత్తశుద్ధితో పనిచేస్తోందని, ప్రభుత్వంపై నమ్మకంతోనే అర్జీలు వస్తున్నాయని, ప్రతి అర్జీకి పరిష్కారం చూపించేలా చర్యలు తీసుకుంటామన్నారు.

యజమానిపై కోపం..మ్యాగజైన్‌కు కన్నం..!

- పనిచేసిన జీతం ఇవ్వలేదని డ్రైవరే చోరీకి పాల్పడ్డాడు
- మరో ఇద్దరు స్నేహితులతో కలసి ప్రేలుడు సామగ్రి చోరీ
- అత్యంత వేగంగా స్పందించిన పోలీసు యంత్రాంగం
- అపాయకర పేలుడు సామగ్రిని స్వాధీనం చేసుకున్న పోలీసులు

వివరాలు వెల్లడిస్తున్న ఏఎస్పీ రోహిత్‌కుమార్ చౌదరి

తాడిపత్రి, డిసెంబరు3, ప్రభాతవార్త

పెద్దవడుగూరు మండలం కోనాపురం రెవెన్యూ పరిధిలోని నిర్జన ప్రదేశంలో ఏర్పాటు చేసిన కార్తికేయ ఎంటర్ ప్రైజెస్‌కు చెందిన మ్యాగ్జైన్‌లో జరిగిన చోరీ కేసును పోలీసులు అత్యంత వేగంగా ఛేదించారు.

పెద్దవడుగూరు పోలీసు స్టేషన్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలను ఏఎస్పీ రోహిత్ కుమార్ చౌదరి వెల్లడించారు. తాను డ్రైవర్‌గా పనిచేసిన యజమాని తనకు జీతం ఇవ్వకుండా వేదిస్తున్నాడనే కోపంతో నిందితుడు రవికుమార్ తన యజమాని మ్యాగ్జైన్‌లో చోరీకి పాల్పడినట్లు ఆయన తెలిపారు. శ్యామ్‌కిరణ్‌కు చెందిన ఈ మ్యాగ్జైన్‌లో రవికుమార్ పనిచేసేవాడని, జీతం ఇవ్వకపోవడంతో పేలుడు పదార్థాలు చోరీ చేసి తన జీతానికి చెల్లు చేసుకుందామనే ఉద్దేశంతో మరో ఇద్దరు స్నేహితులతో కలసి రవికుమార్ పేలుడు పదార్థాలు దొంగలించినట్లు ఆయన చెప్పారు. అందులో భాగంగా సోమవారం అర్ధరాత్రి పామిడిలోని నాగిరెడ్డి కాలనీకి చెందిన చిట్టావుల రాము, కల్లూరు గ్రామానికి చెందిన ఉప్పర వీరేష్‌లను తోడుగా తీసుకోని మ్యాగ్జైన్‌లోని పేలుడు పదార్థాలను చందన రవికుమార్ తస్కరించాడు. శ్యామ్‌కిరణ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న తర్వాత ఎస్పీ జగదీష్, ఏఎస్పీ రోహిత్‌కుమార్ ఆదేశాల మేరకు పెద్దవడుగూరు సీఐ రామసుబ్బయ్య, ఎస్సై ఆంజనేయులు ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలుగా ఏర్పడి దర్యాప్తు చేపట్టారు. వీరికి అందిన సమాచారం మేరకు ప్రధాన నిందితుడు రవికుమార్‌ను అదుపులోకి తీసుకొని విచారించారు. సాధారణ డిటోనేటర్స్ 11,500, పవర్ జెల్ 100 కిలోలు, డీకార్డ్ 375 మీటర్లు, నోనెల్స్, టీఎల్‌డీ 444, వాడినవి మరో 48 వంతున మ్యాగ్జైన్ నుంచి నిందితులు దొంగలించినట్లు విచారణలో తేలిందని, వాటి విలువ సుమారు రూ. 2 లక్షలు ఉంటుందని ఏఎస్పీ వివరించారు. మ్యాగ్జైన్ వద్ద నుంచి చందనకు చేరవేయడానికి ఉపయోగించిన కారును, మ్యాగ్జైన్‌కు రంధ్రం వేయడానికి ఉపయోగించిన పరికరాలను కూడా స్వాధీనం చేసుకొని నిందితులను అరెస్టు చేశారు. 331(4), 305(ఎ) సెక్షన్‌లతో పాటు ఎక్స్‌ప్లోజివ్స్ చట్ట ప్రకారం నిందితులపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ కేసును ఇంత వేగంగా ఛేదించినందుకు పెద్దవడుగూరు పోలీసులకు ఎస్పీ, ఏఎస్పీలతో పాటు స్థానికుల నుంచి కూడా అభినందనలు వెల్లువెత్తాయి

మతసామరస్యానికి ప్రతీక బాబా ఫక్రుద్దీన్ దర్గా

- ప్రపంచశాంతికి సందేశం జాతీయ సమైక్యత సెమినార్: తాజ్ బాబా

- ప్రజలు ప్రేమ, దయ, కరుణ, శాంతి, సహనం తో మెలగాలి: వక్తలు

సమైక్యతను తెలుపుతున్న వివిధ మతాల గురువులు

పెనుకొండ డిసెంబర్ 3 (ప్రభాతవార్త)

మతసామరస్యానికి ప్రతీక బాబా ఫక్రుద్దీన్ దర్గా అని, ఉరుసు సందర్భంగా నిర్వహించే జాతీయ సమైక్యత సెమినార్ ప్రపంచ శాంతికి సందేశమని బాబయ్య స్వామి దర్గా మాజీ పీఠాధిపతి తాజ్ బాబా పేర్కొన్నారు. దక్షిణ భారతదేశంలో సుప్రసిద్ధిగాంచిన పెనుకొండ బాబయ్య స్వామి 753 ఉరుసు సందర్భంగా మంగళ వారం రాత్రి నిర్వహించిన నేషనల్ ఇంటి గ్రేషన్ సెమినార్ ప్రపంచశాంతికి అద్భుత మైన సందేశంగా నిలిచిందని పలువురు వక్తలు తెలిపారు. ఈ కార్యక్రమానికి హిందూ, ముస్లిం, క్రైస్తవం, మతాలఅధ్యక్షతన పీఠాధిపతులు హాజరయ్యారు. ప్రస్తుత పీఠాధిపతి నజర్ హుసేని ఆధ్వర్యంలో దర్గా ముతవల్లి తాజ్ బాబా అధ్యక్షతన నేషనల్ ఇంటిగ్రేషన్ సెమినార్ కార్యక్రమం లో వివిధ మతాల పీఠాధిపతుల యొక్క ప్రసంగాలు ఉర్దూ, తెలుగు కవుల యొక్క కవితలు ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది. తాజ్ బాబు మాట్లాడుతూ గత 38 సంవత్సరాల నుండి మతసామరస్య కార్యక్రమాన్ని పెనుకొండ దర్గా ఉరుసు గంధం పూజ మహోత్సవం సందర్భంగా జాతీయ సమైక్యత సెమినార్ ను జరుపుకుంటూ వచ్చాం. ఈ కార్యక్రమానికి వివిధ మతాల పీఠాధిపతులు కవులు కళాకారులు మేధావులు అందరూ హాజరవుతూ వస్తున్నారు. దీనివల్ల ఆలనాడు బాబా ఫక్రుద్దీన్ అందర్నీ కలుపుకొని, మతాలు కులాల బేధ భావాలు మరిచి మనందరం ఒకటే అనే పిలుపును ఆదర్శంగా తీసుకొని నేటి వరకు అలుపెరుగ కుండా జాతీయ సమైక్యత సెమినార్ ను జరుపుతూ వసున్నము అని మనం అందరూ కలిసిమెలిసి ఇలాగే ఒకే కుటుంబ సభ్యులుగా బ్రతకాలి అని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నటువంటి సిక్కు మతాధిపతి జగ్ జ్యోత్ సింగ్ మాట్లాడుతూ మనుషులంతా ఒక్కటే మనలో ఎలాంటి బేధ భావాలు లేకుండా సమష్టిగా మన దేశ ఐక్యతను పెంపొందించాలని తెలిపారు. ఇలా పెనుగొండ దర్గాలో జాతీయ సమైక్యత దినోత్సవం లో పాల్గొన్న వక్తలు అందరూ జాతి సమైక్యతా సందేశాన్ని పంచారు, ప్రజలు ప్రేమ, దయ, కరుణ, శాంతి, సహనంతో మెలగాలని తెలిపారు. తెలుగు కవులు తులసీదాస్, ముద్దరంగప్ప, ఉర్దూ కవులు మహమూద్ షాహిద్, అతవుల్లా, తదితరులు మత సామరస్యం కవితలతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. అతిథులు గా జగ్ జ్యోత్ సింగ్, అతవుర్ షా బుద్ధిని మానవ హక్కుల పరిరక్షణ కమిటీ డిస్ట్రిక్ట్ ప్రెసిడెంట్ జాన్ ప్రియనాత్ , ఉల్లాల్ దర్గా పీఠాధిపతి మదని, పాల్గొన్నారు. సత్యసాయి జిల్లా రచయితల అధ్యక్షులు జాబిలి చాంద్ బాష టిప్పు సుల్తాన్ యునైటెడ్ ఫ్రంట్ జాతీయ అధ్యక్షులు ఉమర్ ఫరూక్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

జడ్పీహెచ్ స్కూలుతనిఖీ చేసిన మంత్రి

పెనుకొండ డిసెంబర్ 3 (ప్రభాతవార్త)

పాఠశాలలో మధ్యాహ్న భోజనం తనిఖీ చేస్తున్న మంత్రి

పెనుకొండ మండల పరిధిలోని రాంపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖల మంత్రి సవిత బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి విద్యార్థులతో ముచ్చటించి పాఠశాలలో ఏవైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి, భోజనం బాగుందా అని అడిగి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఉపాధ్యాయులు అర్థమయ్యేలా బోధిస్తున్నారా అని విద్యార్థులతో తెలుసుకున్నారు. విద్యార్థులు అందరూ బాగా కష్టపడి చదివి మంచి మార్కులు తెచ్చుకోవాలని తల్లిదండ్రులకు పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా న్యాయవాదుల దినోత్సవం

బార్ ఆఫీసులో న్యాయవాదుల దినోత్సవం జరుపుకున్న న్యాయవాదులు

మడకశిర టౌన్ డిసెంబర్ 3 ప్రభాతవార్త.

మడకశిర పట్టణంలో బార్ ఆఫీసులో బుధవారం న్యాయవాదుల దినోత్సవం బార్ అసోసియేషన్ సభ్యులు కేక్ కట్ చేసి ఘనంగా జరుపుకొన్నారు. ఈ కార్యక్రమంలో బార్ న్యాయవాదుల కమిటీ సభ్యులు రాధాకృష్ణ, గోవర్ధన్ రెడ్డి, లోకేష్, గోవిందప్ప, రాజణ్ణ, గోపాల్ రావ్, భాస్కర్, సురేష్, రవి, న్యాయవాదులు పాల్గొన్నారు

నేడు సిద్ధేశ్వర స్వామి లక్ష దీపోత్సవం

కరేగౌడ్

అమరాపురం డిసెంబర్ 3 ప్రభాతవార్త

ఉమ్మడి అనంతపురం జిల్లాలో పవిత్ర పుణ్యక్షేత్రంగా, భక్తుల కొంగు బంగారంగా మానవాకృతిలో భక్తులకు దర్శనం ఇచ్చే దక్షిణ భారతదేశంలోనే పేరుగాంచిన హేమావతి హిందేరు సిద్ధేశ్వర స్వామి లక్ష దీపోత్సవం మరియు పూలరథోత్సవ వేడుకలను నేడు వైభవంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేసినట్లు విచ్చేసి ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజుకు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి లకు మరియు వివిధ ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు స్వాగతం పలుకుతున్నట్లు ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ కరేగౌడ్, దేవదాయ శాఖ ఈవో నరసింహా రాజులు తెలిపారు. మార్గశిర శుద్ధ పౌర్ణమి గురువారం ఉదయమే సుప్రభాత సేవ, రుద్రాభిషేకం కార్యక్రమాలతో ప్రారంభమై రాత్రి 7 గంటలకు లక్షద్వీ పోత్సవం మరియు పూల రథోత్సవం 26వ వార్షికోత్సవ వేడుకలను వైభవంగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు కమిటీ సభ్యులు అశ్వత్ నారాయణ, తిప్పేస్వామి, ఈరన్న తెలిపారు. సాయంత్రం హిందూ ధార్మిక జన జాగృతి కార్యక్రమం బెంగళూరు కుమారి హారిక మంజునాథులచే నిర్వహించబడునని, అదేవిధంగా చిత్తూరు జిల్లా శ్రీ మంజునాథ నాటకమండలి వారిచే వీరబ్రహ్మేంద్రస్వామి జీవిత చరిత్ర నాటక ప్రదర్శనను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, హిందూపురం ఎంపీ పార్థసారథి, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, రాష్ట్ర టిడిపి కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి, రాష్ట్ర వక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణతదితరులు ముఖ్య అతిథులుగా విచ్చేస్తున్నట్లు ఉత్సవ కమిటీ చైర్మన్ పేర్కొన్నారు.

స్పీడ్ బ్రేకర్లు వేయడానికి ఇంకెన్నాళ్లు...!

ఆర్,అండ్,బి అధికారుల నిర్లక్ష్యానికి నిండు ప్రాణం బలి

గణపతి నిమజ్జనానికి తొలగించిన స్పీడ్ బ్రేకర్లు

నిమజ్జనం ముగిసి మూడు నెలలు గడిచిన పట్టించుకోని అధికారులు

హిందూపురం టౌన్ డిసెంబర్ 03 ప్రభాతవార్త

రోడ్డుపై వేగనిరోధకాలు తొలగించిన దృశ్యం

హిందూపురం పట్టణ వ్యాప్తంగా ప్రధాన రహదారులలో ఉన్న స్పీడ్ బ్రేకర్లను వినాయక చవితి సందర్భంగా విగ్రహాలను నిమజ్జనానికి తరలించేందుకు తాత్కాలికంగా తొలగిస్తారు. అయితే నిమజ్జనం గడిచి మూడు నెలలు కావస్తున్న ఇంతవరకు సంబంధిత ఆర్ అండ్ బి అధికారులు పట్టణ వ్యాప్తంగా ఉన్న ప్రధాన రహదారులలో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయకపోవడంతో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. హిందూపురం పట్టణంలో రద్దీగా ఉండే రహమత్పురం కూడలి నుండి లేపాక్షికి వెళ్ళే మార్గంలో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ రోడ్ లో స్పీడ్ బ్రేకర్లు లేకపోవడంతో వాహనాలు అతివేగంగా నడుపుతున్నారు. గడిచిన అక్టోబర్ 11వ తేదీన శ్రీకంఠపురం కు చెందిన చిరు వ్యాపారి గంగరత్నమ్మ అనే మహిళను ద్విచక్ర వాహనదారుడు వేగంగా వచ్చి ఢీకొట్టడంతో ఆమె కొద్ది రోజులు కోమాలోకి వెళ్ళింది. అదేవిధంగా మంగళవారం రాత్రి సమయంలో లేపాక్షి రోడ్డు లోని అయ్యప్ప స్వామి గుడి ముందర ఆటో వేగంగా వచ్చి వృద్ధుడిని ఢీకొట్టడంతో శంకరప్ప 60 అక్కడికక్కడే మృతి చెందాడు. ఇప్పటికే చిన్న చిన్న ప్రమాదాలు లెక్కలేనన్ని జరిగాయి ఇలా వారానికి నాలుగు అయిదు చొప్పున ప్రమాదాలు జరుగుతున్న సంబంధిత అధికారులలో చలనం లేకపోవడం ఆర్,అండ్,బి అధికారులు అలసత్వానికి నిదర్శనం. ఈ ప్రాంతంలో ఎక్కువ పాఠశాలలు ఉండడంతో రోడ్డుపై ఉదయం సాయంత్రం వేళల్లో విద్యార్థులు సైతం సైకిళ్లపై ఎక్కువగా తిరుగుతుంటారు. పండుగ పేరుతో తొలగించిన స్పీడ్ బ్రేకర్లు వేయడానికి ఇంకెన్నాళ్లు పడుతుందంటూ స్థానిక ప్రజలు అధికారులు ప్రజాప్రతినిధులను ప్రశ్నిస్తున్నారు. ఇదే విషయంపై గతంలో మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో వైయస్సార్సీపీకి చెందిన ప్రతిపక్ష నాయకులు స్పీడ్ బ్రేకర్లు వేయాలంటూ సమస్యను లేవనెత్తగా కమిషనర్ స్పందిస్తూ ఆర్ అండ్ బి అధికారులతో మాట్లాడి స్పీడ్ బ్రేకర్లు వేయిస్తామని తెలిపారు. అయినప్పటికీ అధికారులలో స్పందన లేదు ఇంకెన్ని ప్రాణాలు పోతే ఆర్ అండ్ బి అధికారులు స్పందిస్తారు అంటూ స్థానికులు మండిపడుతున్నారు. ఇదే విషయంపై వివరణ కోరేందుకు ఆర్,అండ్,బి ఏఈ మోహన్ బాబుకు ప్రభాతవార్త ఫోన్ చేయగా ఏఈ స్పందించలేదు.

మరుగుదొడ్లను తొలగించండి

మరుగుదొడ్లను పరిశీలిస్తున్న శానిటరీ ఇన్స్పెక్టర్ శంకర్

హిందూపురం టౌన్ డిసెంబర్ 03 ప్రభాతవార్త

హిందూపురం పట్టణం డి,బి కాలనీలోని వాసవి పాఠశాల ఆవరణలో పాఠశాల నిర్వాహకులు స్థానిక నివాసాలకు అనుకుని మరుగుదొడ్లు నిర్మించారని. దీనివలన ఇళ్లల్లోకి దుర్వాసన వెదజల్లుతోందంటూ స్థానికులు ఇటీవల మున్సిపల్ చైర్మన్ డి,ఇ రమేష్ కుమార్ ను కలిసి మరుగుదొడ్లు తొలగించాలని ఫిర్యాదు చేశారు. దీంతో బుధవారం శానిటరీ ఇన్స్పెక్టర్ శంకర్, శానిటరీ సెక్రటరీ రమేష్ బాబు, మేస్త్రి రఘులు పరిశీలించారు. ఈ సందర్భంగా సానిటరీ ఇన్స్పెక్టర్ శంకర్ మాట్లాడుతూ స్థానికులకు దుర్వాసన వెదజల్లుతోందంటూ ఫిర్యాదు రావడంతో పరిశీలించడానికి వచ్చామని అయితే దుర్వాసన వెదజల్లడం వాస్తవమేనని అన్నారు. దీనిపై పాఠశాల నిర్వాహకులకు నోటీసులు జారీ చేస్తామని తెలిపారు.

దివ్యాంగుల మనోధైర్యంకై పోటీలు

వికలాంగులకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం

గోరంట్ల డిసెంబర్ 2 ప్రభాతవార్త.

అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం పురస్కరించుకొని గోరంట్ల మండల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా బుధవారం లయన్స్ క్లబ్ కమిటీ సభ్యులు ప్రధాన కార్యదర్శి డిష్ దస్తగిరి, ఆగిశం నాగరాజు, శివకుమార్, నబీ రసూల్, శ్రీనివాసులు ల ఆధ్వర్యంలో చిలమత్తూరు మండలంలోని సమర్ధనం దివ్యాంగుల సంఘం సెంటర్లో పలు కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో లయన్ క్లబ్ సభ్యులు మాట్లాడుతూ దివ్యాంగులలో మనోధైర్యాన్ని నింపుతూ వారిలోని ప్రతిభను వెలికితీస్తూ ఆటలు పోటీలు నిర్వహించి ప్రతిభ కనబరిచిన వారికి ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహా నిర్మాణానికి భూమి పూజ

అంబేద్కర్ విగ్రహా నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న తెదేపా నాయకులు

రొద్దం. డిసెంబర్ 3 ప్రభాతవార్త

ఏంకొత్తపల్లి గ్రామంలో ఎస్సీ కాలనీలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ చేయడం చాలా సంతోషకరమైన విషయం అంబేద్కర్ విగ్రహాన్ని మంత్రి సవిత తన సొంత నిధులతో ఇక్కడ విగ్రహం ఏర్పాటు చేయడం చాలా గొప్ప విషయమని రొద్దం నరసింహులు మంత్రికి ధన్యవాదాలు తెలియజేశాడు ఈ సందర్భంగా తెదేపా నాయకులు మాధవ నాయుడు నరసింహులు మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత సృష్టికర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అనాడే రాజ్యాంగాన్ని రచించి ఎస్సీలకు బీసీలకు మైనారిటీ కులాలకు ఉపకులాలు చేసి రాజ్యాంగం రచించడం జరిగింది. మన మండల పరిధిలో ఏ గ్రామంలోనైనా అంబేద్కర్ విగ్రహం వాల్మీకి విగ్రహం కనదాసు విగ్రహాలు ఏర్పాటు చేయాలని మంత్రి సవిత దృష్టికి తీసుకుపోతే వెంటనే వారికి తమ సొంత నిధులతో విగ్రహాలు ఏర్పాటు చేసేందుకు సుముకుత వ్యక్తం చేస్తున్నదని ఈరోజు ఇంతటి గొప్ప కార్యక్రమం చేసుకోవడం ఎం కొత్తపల్లి గ్రామస్తుల అదృష్టమని తెలియజేయడం జరిగింది అనంతరం ఆరోగ్యంతో బాధపడుతున్న కార్యకర్తలను పరామర్శించి సచివాలయంలో అధికారులు నాయకులు కలిసి రైతులను ఉద్దేశించి మాట్లాడడం జరిగింది ఈ కార్యక్రమంలో నరహరి వెంకటరామిరెడ్డి టైలర్ ఆంజనేయులు యు నరసింహులు పుల్లప్ప అశ్వర్థ నారాయణ తిరుపాల్ నాయుడు సిద్ధన్న నాగరాజు వీరప్ప శేషు నగేష్ తదితరులు కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

రైతు సమస్యలను చర్చించడానికే రైతన్న మీకోసం

ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రసంగాన్ని వీక్షిస్తున్న అధికారులు, రైతులు

బత్తలపల్లి, డిసెంబర్ 3 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతన్న మీకోసం కార్యక్రమంలో రైతుల సమస్యలను తెలుసుకుని పరిష్కరించడానికేనని ఏడిఏ లక్ష్మానాయక్ పేర్కొన్నారు. బుధవారం మండలంలోని 11 రైతు సేవా కేంద్రాలలో రైతన్న మీకోసం కార్యక్రమాన్ని నిర్వహించారు. సంజీవపురంలో జరిగిన కార్యక్రమానికి ధర్మవరం వ్యవసాయ సహాయ సంచాలకులు లక్ష్మానాయక్, మండల వ్యవసాయాధికారి ఓబిరెడ్డి, వెటర్నరీ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాసులు, వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీనివాస్, గ్రామ ఉద్యాన అధికారి చరిత్, మండల ఉద్యాన అధికారి అమరేశ్వరి, శాస్త్రవేత్తలు మాధవి లత, త్రికల మాధవి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అందజేయుచున్న వివిధ పథకాల గురించి రైతులకు వివరించారు. అన్నదాత సుఖీభవ ఎస్సీ, ఎస్టీ రైతులకు వంద శాతం రాయితీతో డ్రిప్పు పరికరాల సరఫరా, ఇతర రైతులకు 90 శాతం రాయితీతో డ్రిప్పు పరికరాల పంపిణీ, అగ్రిటెక్, సమర్థ నీటి యాజమాన్యం, డిమాండ్ ఆధారిత పంటల సాగు, వ్యవసాయంలో సాంకేతికత, డ్రోన్ల వినియోగము మొదలైన కార్యక్రమాల గురించి రైతులకు వివరించారు. గడచిన మూడు సీజన్లలో సాగుచేసిన పంటల సాగు సరలి, సాగులోని సమస్యలను చర్చించారు. రాబోయే మూడు పంట సీజన్లకు సంబంధించి పంటల సాగు ప్రణాళికపై రైతులతో చర్చించారు.

గ్రామసచివాలయాల శాఖాధికారి నియామకం

రామ్మోహన్ నాయుడు

బత్తలపల్లి, డిసెంబర్ 3ప్రభాతవార్త

గ్రామ వార్డు సచివాలయల ప్రత్యేక అధికారిగా రామ్మోహన్ నాయుడు బాధ్యతలు స్వీకరించారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో పదోన్నతిపై విచ్చేసిన రామ్మోహన్ నాయుడు బాధ్యతలు స్వీకరించి మర్యాదపూర్వకంగా ఎంపీడీవో నరసింహ నాయుడును కలిశారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలను ప్రజలకు మరింత చేరువ చేయాలనే ఉద్దేశంతో ఏర్పాటుచేసిన గ్రామ సచివాలయాల పర్య వేక్షణకు ప్రత్యేక అధికారిగా రామ్మోహన్ నాయుడును నియమించినట్లు ఎంపీడీవో నరసింహా నాయుడు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ వార్డు సచివాలయల శాఖ అధికారి (ఎంజిఓ) రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ సచివాలయ ఉద్యోగులు సమయపాలన, పనితీరును పర్యవేక్షించనున్నట్లు తెలిపారు.

వీఆర్ఏ అంత్యక్రియలకు నగదు అందజేత

కనగానపల్లి డిసెంబర్ 3 ప్రభాతవార్త

మండలంలోని యలకుంట్ల గ్రామ రెవిన్యూ సహాయకుడు వెట్టి సుబ్బరాయుడు 65 సం" అనారోగ్యంతో మృతి చెందాడు. తహశీల్దార్ జీ.వి. ప్రసాద్ మరియు కార్యాలయ సిబ్బందితో కలసి వెట్టి సుబ్బరాయుడు మృత దేహానికి నివాళులు అర్పించి మరియు మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి కర్మకాండల కొరకు 15 వేల రూపాయలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ దేవపుత్ర, వీఆర్వో ప్రభాకర్ రావు, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం

కనగానపల్లి డిసెంబర్ 3 ప్రభాతవార్త

మాట్లాడుతున్న ఎంఈఓ అరుణమ్మ

మండల కేంద్రంలోని భవిత కేంద్రం నందు బుధవారం అంత ర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారులు అరు ణమ్మ, మరియు శ్రీదేవి లు ముఖ్య అతిథులుగా పాల్గొ న్నారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారి 1 అరుణమ్మ అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అరుణమ్మ మాట్లాడుతూ దివ్యాంగ విద్యార్థులు ఎలా వుంటారు. వారి ప్రవర్తన గురించి వివరించడం జరిగింది. మండల కేంద్రానికి చెందిన దివ్యాంగుడు సంజీవ రాయుడు ఆయన దివ్యాంగుడు కావడం వలన దివ్యాంగుల విషయాలపై ఆయన చాలా క్షుణ్ణంగా తెలియజేసి తల్లిదండ్రులందరినీ అవగాహనపరిచి వారి కార్యక్రమాలలో వారి పిల్లలకి ఎటువంటి లోటు చేయకూడదని పదేపదే విన్నవించడం జరిగింది. అనంతరం దివ్యంగా పిల్లలతో ర్యాలీ నిర్వహించారు. తరువాత ఆటల పోటీలలో కొత్తచెరువు లో జరిగిన గెలుపొందిన పిల్లల కు సర్టిఫికెట్లు ఎంఈఓల చేతులమీదుగా అందజేశారు. భవిత పిల్లలకు బహు మతులు ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రత్యేక విద్య స్కూల్ అసిస్టెంట్ లక్ష్మయ్య, బిసి కాలనీ టు ఎంపీపీ స్కూల్ హెచ్ఎం గంగాధర్, భవిత ఉపాధ్యాయులు వల్లూరి జగదీష్, ఎం.లలితమ్మ దివ్యాంగ పిల్లలు తదితరులు పాల్గొన్నారు

80 శాతం సబ్సిడీతో ఉలవల పంపిణీ

రైతులకు ఉలవలు పంపిణీ చేస్తున్న నాయకులు అధికారులు

రొళ్ల డిసెంబర్3 ప్రభాత వార్త

రైతులకు 80 శాతం సబ్సిడీతో ఉలవలు పంపిణీ చేస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి వెంకట బ్రహ్మం తెలిపారు. రూ. 560 విలువైన 10 కేజీల ఉలవల ప్యాకెట్ సబ్సిడీ పోను కేవలం రూ. 112లకే లభిస్తుందన్నారు. బుధవారం మండలంలోని ఎం. రాయపురం రైతు సేవా కేంద్రంలో రైతులకు ఉలవలను పంపిణీ చేశారు. అనంతరం రొళ్ల మండలంలో అన్ని రైతు సేవా కేంద్రం లో రైతన్న మీ కోసం కార్యక్రమంలో భాగంగ రైతన్న మీ కోసం ..వర్క్ షాప్ నిర్వహించి 202526 రబీ, 2026 27 ఖరీఫ్ ,రబీ సంబందించి ప్రణాలిక ఏర్పాట్లపై వివరించారు. అలగే అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకం సంబంధించి గ్రీవెన్స్ లో వచ్చిన సమస్యలను రైతులతో చర్చించి పరిష్కరించారు. గిట్టుబాటు ధర ఉన్న పంటలపై అవగాహన మరియు మేలయిన యాజమాన్య పద్ధతులు గురించి రైతులకు తెలియజేశారు. ఎం ఎస్, ఎంఐఎస్ ద్వార రైతుల నుండి పంట కొనగోలు చేసి అధుకోవడంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారితో పాటు మడకశిర మార్కెట్ యార్డు చైర్మన్ గురుమూర్తి, కుంచిట్టి గా ఒక్కలిగా సాధికార సమితి కన్వీనర్ పాండురంగప్ప, మండల కన్వీనర్ ఈరన్న, సింగల్ విండో అధ్యక్షులు దాసిరెడ్డి, ఏపీ ఐఐసి డైరెక్టర్ రామకృష్ణ, మండల బీసీ సెల్ అధ్యక్షులు నాగరాజ్ ,మండల క్లాస్టర్ కో కన్వీనర్ మారుతి ప్రసాద్ ,మండల కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు రైతులు పాల్గొన్నారు.

పుట్టపర్తి లో ఎన్ ఆర్ ఎల్ ఎమ్ ,ఎం సి ఎల్ ఎఫ్ విజన్ బిల్డింగ్ శిక్షణా కార్యక్రమం ప్రారంభం

విజన్ బిల్డింగ్ శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్న దృశ్యం

శ్రీసత్యసాయిజిల్లా (వైద్యము) డిసెంబర్ 3 ప్రభాతవార్త

శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి లోని డి ఆర్ డి ఏ వెలుగు జిల్లా సమాఖ్య ట్రైనింగ్ సెంటర్ నందు ఎన్ ఆర్ ఎల్ ఎమ్ , ఎం సి ఎల్ ఎఫ్ విజన్ బిల్డింగ్ 1, 2, 3 పై శిక్షకుల శిక్షణ కార్యక్రమం నాలుగు రోజుల శిక్షణా కార్యక్రమం బుధవారం ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రాజెక్ట్ డైరెక్టర్ నరసయ్య హాజరయ్యారు. కార్యక్రమాన్ని జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించిన ప్రాజెక్ట్ డైరెక్టర్ స్వయంగా శిక్షణా కార్యక్రమ లక్ష్యాలు, గ్రామ స్థాయి అభివృద్ధి దిశలో విజన్ బిల్డింగ్ ప్రాముఖ్యతను వివరించారు. ఈ శిక్షణ కార్యక్రమాలు డిసెంబర్ 6 వరకు కొనసాగుతాయన్నారు. కార్యక్రమంలో డి పి ఎం ఐ బి ఎం కె సత్యనారాయణ, డి పి ఎం హెచ్ఆర్, ఫైనాన్స్ కె. రామిరెడ్డి, జిల్లా శిక్షకుల శిక్షకులు వై. భారతమ్మ (ఏ పి ఎం),ఏ. ముత్యాలప్ప(ఏ పి ఎం)తదితరులుపాల్గొన్నారు. గ్రామీణ పేదరిక నిర్మూలన సీఈవో ఆదేశాల మేరకు రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో బుధవారం ఒకేసారి శిక్షణా కార్యక్రమాలు ప్రారంభించబడ్డాయన్నారు. శిక్షణలో ప్రధాన అంశాలు భవిష్యత్తు కళ, విజన్ బిల్డింగ్ ,గతిశీల అభివృద్ధి దిశగా 5 సంవత్సరాల వ్యవధికి గ్రామసంఘం మరియు మండల సమాఖ్యలు తమ భవిష్యత్తు లక్ష్యాలను నిర్దేశించుకునే విధానంపై శిక్షణ. గ్రామసంఘం స్థాయిలో విజన్ రూపకల్పన, మండల సమాఖ్య స్థాయిలో ప్రణాళికలు తయారీ, మోడల్ మండలాల కోసం ప్రత్యేక శిక్ష ణఏపీఎంలు, సీసీలు, ఎమ్మెస్ ఏలు, ఎల్ సి, సీసీ లు తమ తమ మండలాల్లో విజన్ అమలు చేయడానికి కావాల్సిన నైపుణ్యాలు, మార్గదర్శకాలు అందించడమే ఈ శిక్షకుల శిక్షణ ప్రధాన లక్ష్యం అన్నారు.

అయ్యప్ప స్వామి భక్తులకు అన్నదాన కార్యక్రమం

స్వావిములకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

కొత్తచెరువు డిసెంబర్ 03 ప్రభాతవార్త

కొత్తచెరువు పట్టడానికి చెందిన విశ్రాంతి ఉపాధ్యాయులు నాగేంద్ర ప్రసాద్ బుధవారం స్థానిక అయ్యప్ప స్వామి దేవాలయం నందు 400 మంది పైగా అయ్యప్ప స్వామి భక్తాదులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు . కొత్తచెరువు అయ్యప్ప స్వామి భక్తమండలి ఆధ్వర్యంలో ప్రతి ఏడాది డిసెంబర్ ఒకటో తేదీ నుంచి డిసెంబర్ 31వ తేదీ వరకు ప్రతిరోజు మధ్యాహ్నం 12 గంటల కి భజన కార్యక్రమం నిర్వహించి అనంతరం అయ్యప్ప స్వామి భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించబడును వాటిలో భాగంగా బుధవారం విశ్రాంతి ఉపాధ్యాయులు నాగేంద్ర ప్రసాద్ అయ్యప్ప స్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా గురు స్వాములు ఆయనకు పూలమాల వేసి దుశలవ తో సత్కరించారు. ఆయనకి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

వై యస్ జగన్‌ను కలిసిన నబి రసూల్

అనంతపురం రూరల్, డిసెంబర్ 03 ప్రభాతవార్త

.గ్రామ సచివాలయాల మండలఅధికారిగా సి. ఉషారాణి బాధ్యతల స్వీకారం

సి. ఉషారాణి బాధ్యతలు స్వీకరిస్తున్న దృశ్యం

గార్లదిన్నె డిసెంబర్ 03 ప్రభాత వార్త: గార్లదిన్నె మండలం గ్రామ సచివాలయాలు మండల అధికారిగా సి. ఉషారాణి బుధవారం ఎంపిడిఓ కార్యాలయంలో అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ కార్యా లయ సిబ్బంది ఆమెకు స్వాగతం తెలిపారు. జిల్లా పంచాయతీ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్గా సేవలందించిన ఉషారాణి, పదోన్నతి ద్వారా మండల బిలీజూళీ అధికారిగా గార్లదిన్నెలో కొత్తగా చేరారు. మండలం లో సచివాలయాల పనితీరు మెరుగుపరచడం, ప్రభుత్వ సేవలను మరింత సమర్థవంతంగా ప్రజలకు చేరవేయడం, ప్రజా సమస్యల పరిష్కారంలో పారదర్శకతను పెంపొందించడం కోసం కృషి చేస్తానని ఆమె తెలిపారు. సచివాలయ వ్యవస్థను బలోపేతం చేయడానికి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తానని ఉషారాణి పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఓ కార్యాలయ సిబ్బంది, గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

గార్లదిన్నెలో స్వర్ణ పంచాయతీ కోసం ఇంటి గుత్తుల వసూళ్లపై అవగాహన కార్యక్రమం

ఇంటి గుత్తుల వసూళ్లపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

గార్లదిన్నె, డిసెంబర్ 03 ప్రభాతవార్త: గార్లదిన్నె మండలంలోని గార్లదిన్నె గ్రామపంచాయతీ పరిధిలో రైల్వే స్టేషన్ వీధిలో బుధవారం స్వర్ణ పంచాయతీ పోర్టల్లో 2025-2026 ఆర్థిక సంవత్సరానికి గాను ఇంటి గుత్తుల వసూళ్లపై అవగాహన కార్యక్రమం నిర్వ హించారు. మండల డిప్యూటీ ఎంపీడీవో గోపాల్, గ్రామపంచాయతీ కార్య దర్శి ఖాదర్ వలి కలిసి ఇంటింటికి వెళ్లి పన్ను చెల్లింపులపై ప్రజలకు వివరా లు అందించారు. అటు పరిశుభ్రత కార్యక్రమం భాగంగా పరిసరాలను స్వచ్ఛంగా ఉంచుకోవాలని, చెత్తను ఖాళీ ప్రదేశాల్లో వేయకూడదని గ్రామ ప్రజలకు సూచించారు. పంచాయతీ అభివృద్ధికి, స్వర్ణ పంచాయతీ లక్ష్య సాధనకు ప్రజల సహకారం అవసరమని అధికారులు చెప్పారు. ఈ కార్యక్రమంలో గార్లదిన్నె గ్రామ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్ వేణు, సచివాలయ సిబ్బంది మరియు స్థానికులు పాల్గొన్నారు.

.రైతన్న మీ కోసం గ్రామసభలో రైతులకు అవగాహన కల్పించిన వ్యవసాయ అధికారి

గ్రామసభలో రైతులకు అవగాహన కల్పిస్తున్న మండల వ్యవసాయ అధికారి

గార్లదిన్నె డిసెంబర్03 ప్రభాత వార్త: రైతన్న మీ కోసం కార్యక్రమంలో భాగంగా బుధవారం గార్లదిన్నె రైతు సేవా కేంద్రంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సమావేశంలో మండల వ్యవసాయ అధికారి సోముశేఖర్ రైతులకు పంటల నిర్వహణ, ప్రస్తుతం సాగు చేస్తున్న పంటలకు సరైన ఎరువుల వినియోగ విధానం, పురుగుమందుల ప్రయోగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వాతావరణ మార్పులు పంటలపై చూపే ప్రభావం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను వినిపించుకోవడంతో పాటు, వాటి పరిష్కారానికి ప్రభుత్వ శాఖల ద్వారా అందుబాటులో ఉన్న సేవలు, కొత్త పథకాలు, సబ్సిడీల వివరాలను కూడా ఆయన వివరించారు. పంటల దిగుబడి పెంచేందుకు శాస్త్రీయ పద్ధతులు అనుసరించడం అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్ర సిబ్బంది, స్థానిక రైతులు పాల్గొన్నారు.

ప్రభుత్వం అందిస్తున్న ప్రయోజనాలను వినియోగించుకోవాలి

రైతన్న మీకోసం కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు రైతులు

బుక్కరాయసముద్రం డిశంబర్ 3 ప్రభాతవార్త

రైతులకు ప్రభుత్వం అందిస్తున్న ప్రయోజనాలను పూర్తిగా వినియోగించ ఎకోవాలని మండల వ్యవసాయ అధికారి శ్యామ్సుందర్రెడ్డి అన్నారు. బుదవా రం బుక్కరాయసముద్రం మండల పరిదిలోని దయ్యాలకుంటపల్లి గ్రామం లోని రైతుసేవా కేంద్రం లో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వ్యవసాయశాఖ లతోపాటు ఆత్మ ప్రాజెక్టు డైరెక్టర్ ఆచార్యయన్జి రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం శాస్త్రవేత్త పశువర్ధక శాఖ సహాయకులు పాల్గొని వారు మాట్లడుతూ రైతులకు వ్యవసాయ సూచనలు సలహాలతో పాటు పంటల నిర్వహణ, ఎరువుల సరైన వినియోగం, పురుగుమందుల నియంత్రణ, మట్టి ఆరోగ్య పరీక్ష ప్రభుత్వ పథకాల అవగాహన వంటి అంశాల పై వివరాలు ఇవ్వడం జరిగింది. అదేవిధంగా పశుసంపద ఆరోగ్యం, పశువుల పోషణ, టీకాల ప్రాధాన్యం, పశువైద్యసేవలు వంటి విషయాలను పశవర్ధకశాఖ సహాయకులు వివరిస్తూ రైతులకు అవగాహన కల్పించారు. అధికారులు రైతుల సందేహాలను ప్రత్యకంగా విని సమాదానాలు ఇచ్చారు. ప్రత్యేకంగా పిఎం కిసాన్, అన్నదాతసుఖీభవ, సూక్ష్మపోషకాలసబ్సి డీ, వ్యవసాయ యాంత్రికరణ, పశుబీమా పాల ఉత్పత్తి పెంపు చర్యలువంటి పథకాల పై స్పష్టమైన సూచనలు చేశారు. శాస్త్రీయ వ్యవసాయ పద్ధతులు అనుసరించడం సమయా నుకూలంగా ఎరువులు పురుగుమందులు వినియోగించడం పంటల రక్షణ చర్యలను ముందుగా చేపట్ట డంవల్ల దిగుబడులు పెరుగుతాయని ఆత్మప్రాజెక్టు డైరెక్టర్ పద్మలత, శాస్త్రవేత్త శశికళ తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున రైతులు పాల్గొన్నారు.

రైతన్న-మీ కోసం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే రైతులకు అధికారులు అందుబాటలో ఉండాలి పరిటాల సునీత

రైతన్న మీకోసం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే పరిటాల సునీత

ఆత్మకూరు, డిసెంబర్ 3 ప్రభాతవార్త

మండల పరిధిలోని సనప గ్రామంలో నిర్వహించిన రైతన్న-మీ కోసం వారోత్సవాలు కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రాప్తాడు నియోజకవర్గ ఎమ్మెల్యే పరిటాల సునీత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు మండల అధికారులు అందుబాటులో ఉండాలన్నారు. తెదేపా పాలనలో ఏడా దిన్నరగా అందిస్తున్న పథకాల గురించి వివరించారు. రైతులు ఏఏ పంటలు సాగు చేస్తున్నారు, నష్టలాభాల నుంచి రైతులతో చర్చించారు. వచ్చే ఐదేళ్లలో రైతు రాజుగా ఉండాలని, ఎక్కడ నష్టపోకుండా వ్యవసాయాన్ని లాభాసాటిగా మార్చాలన్నదే లక్ష్యమన్నారు. చీనీ పంటకు ఆశించే తెగుళ్లు గురించి రైతులకు అధికారులు అవగాహన కల్పించి పంట నష్టపోకుండా చూ సే బాధ్యత అధికారులేదని తెలిపారు. టమెటా రైతులకు ఈ ఏడాది ధర పలు కుతు న్నాయని, అరటి రైతులకి మాత్రం అరటికి ధరలు లేకపోవడం బాధాక రమని, రైతులు పంటలు సాగు చేసే ముందే ఒక ప్రణాళిక ఉండాలన్నారు. రైతులు, అధికారులు సమన్వయంతో పంటలు సాగు చేస్తే మంచి ఫలితాలు సాధించవచ్చని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు, అధికారలు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మంత్రికి ఉపాధ్యాయుల సమస్యలను విన్నవించిన ఎన్టిఏ నేతలు

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 3 ప్రభాతవార్త

రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ని నోబుల్ టీచర్స్ అసోసియేషన్ పక్షాన మర్యాదపూర్వకంగా కలిసి ఉపాధ్యాయుల ఆర్థిక బకాయిలపై ప్రాతినిధ్యం చేయడం జరిగింది. ఉపాధ్యాయులకు రావాల్సిన అన్ని ఆర్థిక ప్రయోజనాలు చెల్లించడానికి ప్రభుత్వం కార్యాచరణ చేస్తోందని మంత్రి తెలియజేసినట్లు టీచర్స్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు, జిల్లా ప్రధాన కార్యదర్శి రవి, జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి సురేంద్రబాబు పాల్గొన్నారు.

ఎన్డీఏ పాలనలో ఆర్భాటమే తప్ప అభివృద్ధి శూన్యం

- వైసీపీ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ చుక్కలూరు దిలీప్‌రెడ్డి

- మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను నిరశిస్తూ గ్రామాల్లో కోటి సంతకాల సేకరణ

.ప్రజలతో మమేకమై కోటి సంతకాల సేకరణ ఉద్దేశ్యాని వివరిస్తున్న చుక్కలూరు దిలీప్‌రెడ్డి.

కోటి సంతకాల సేరకణ చుక్కలూరు దిలీప్‌రెడ్డి.

పామిడి, డిసెంబర్ 03 ప్రభాతవార్త

ఎన్డీఏ పాలనలో ఆర్భాటమే తప్ప అభివృద్ధి శూన్యంగా మారిందని వైసీపీ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ చుక్కలూరు దిలీప్‌రెడ్డి ధ్వజమెత్తారు. వైసీపీ అధినేత, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు గుంతకల్లు మాజీ ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి సూచనలతో బుధవారం మండల పరిదిలోని దేవరపల్లి, కాళాపురం, ఖాదర్‌పేట, అనుంపల్లి, కట్టకిందపల్లి గ్రామ పంచాయతీల్లో ఆపార్టీ శ్రేణులతో కలిసి పర్యటించిన రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ చుక్కలూరు దిలీప్‌రెడ్డి ప్రజలతో మమేకమై రాష్ట్రంలో మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను నిరశిస్తూ కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈసందర్భంగా చుక్కలూరు దిలీప్‌రెడ్డి మాట్లాడుతూ రాబోయేది వైసీపీ ప్రభుత్వమే అని వై.ఎస్.జగ న్మోహన్‌రెడ్డి తిరిగి ముఖ్య మంత్రి అవతారన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థలను నిర్వీర్యం చేస్తున్న పాలకులు భవిష్యత్తులో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో అనుంపల్లి, దేవరపల్లి సర్పం చులు నారాయణ స్వామి, సూర్యనారాయణ, ఆపార్టీ మండల వైస్‌కన్వీనర్ నీలూరు హరినా థ్‌రెడ్డి, జిల్లా యువజన విభాగం కార్యదర్శి పామిడి సూరి, నాయకులు నక్కా ఓబుళేసు, ఆధిశేషయ్య, చంద్రశేఖర్‌రెడ్డి, దామోదర్‌రెడ్డి, శివారెడ్డి, శ్రీనివా సులు, లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.

వికలాంగుల అభివృద్ధికి ప్రతిఒక్కరూ తోడ్పాటును అందించాలి

- ఎంఈఓ జయానాయక్ - భవిత కేంద్రంలో ఘనంగా అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం

చిన్నారుల మధ్య కేక్‌ను కట్ చేస్తున్న ఎంఈఓ జయానాయక్.

చిన్నారులకు నగదు ను ఇవ్వాలని ఐఈఆర్‌పీలకు అందజేస్తున్న దృశ్యం

పామిడి, డిసెంబర్ 03 ప్రభాతవార్త

సమాజంలో అందరితో సమానంగా వికలాంగులు అభివృద్ధి చెందటానికి ప్రతిఒక్కరూ తోడ్పాటును అందించాల్సిన అవసరం ఎంతైనావుందని ఎంఈఓ జయానాయక్ పేర్కొన్నారు. పట్టణంలోని భవిత కేంద్రం నందు బుదవారం ఐఈఆర్‌పీల ఆధ్వర్యంలో అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బుందిమాంద్యం చిన్నారులకు ప్రతిరోజు మహోన్నతుల విజయగాథలను తెలియజేయాలని ఐఈఆర్ పీ లకు సూచించారు. స్టీఫెన్ హాకింగ్, థామస్ అల్వా ఎడిసన్, సుధాచంద్రన్ వంటి మహానుభావుల చరిత్రలు పిల్లల్లో మనోధైర్యం, నమ్మకం, ప్రేరణ కలిగిస్తా యని తెలిపారు. వికలాంగత్వం అనేది అసమర్ధత కాదని తెలియజేస్తూ శక్తిశరీరం నుంచి కాదు ధైర్యం నుండి వస్తుందన్నారు. వికలాంగులు అన్నిర ంగాల్లో అభివృద్ధి సాధించటానికి అంగవైకల్యం ఏమాత్రం అడ్డు కాదని అందు వల్ల పట్టుదలతో ముందుకెళ్తూ అనుకున్న లక్ష్యాలను చేరుకుని పలువురికి ఆదర్శంగా నిలువాలని పిలుపునిచ్చారు. అనంతరం బుద్ధిమాంద్యం వికలాం గులైన చిన్నారులు వారి తల్లిదండ్రుల మధ్య కేక్‌ను కట్ చేసిన ఎంఈఓ జయానాయక్ వారికి బహుమతులను పంపిణీ చేసి వేడుకలను పురష్కరించుకుని నిర్వహించిన వివిధ పోటీల్లో పాల్గొన్న చిన్నారులను అభినందిస్తూ నగదును అందజేసి స్వీట్లను పంచిపెట్టారు. ఈకార్యక్ర మంలో ఎంఈఓ-2 సత్యనారాయణ, ఐఈఆర్‌పీలు లక్ష్మిప్రసన్న, జ్యోతీ, బుద్ధిమాంద్యం వికలాంగులైన చిన్నారులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం అందిస్తున్న ప్రయోజనాలను వినియోగించుకోవాలి

రైతన్న మీకోసం కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు రైతులు

బుక్కరాయసముద్రం డిశంబర్ 3 ప్రభాతవార్త

రైతులకు ప్రభుత్వం అందిస్తున్న ప్రయోజనాలను పూర్తిగా వినియోగించుకోవాలని మండల వ్యవసాయ అధికారి శ్యామ్‌సుందర్‌రెడ్డి అన్నారు. బదవారం బుక్కరాయసముద్రం మండల పరిదిలోని దయ్యాలకుంటపల్లి గ్రామంలోని రైతుసేవా కేంద్రంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వ్యవసాయశాఖలతోపాటు ఆత్మ ప్రాజెక్టు డైరెక్టర్ ఆచార్యయన్జి రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం శాస్త్రవేత్త పశువర్ధక శాఖ సహాయకులు పాల్గొని వారు మాట్లడుతూ రైతులకు వ్యవసాయ సూచనలు సలహాలతో పాటు పంటల నిర్వహణ, ఎరువుల సరైన వినియోగం, పురుగుమందుల నియంత్రణ, మట్టి ఆరోగ్య పరీక్ష ప్రభుత్వ పథకాల అవగాహన వంటి అంశాల పై వివరాలు ఇవ్వడం జరిగింది. అదేవి ధంగా పశుసంపద ఆరోగ్యం, పశువుల పోషణ, టీకాల ప్రాధాన్యం, పశువైద్యసేవలు వంటి విషయాలను పశవర్ధకశాఖ సహాయకులు వివరిస్తూ రైతులకు అవగాహన కల్పించారు. అధికారులు రైతుల సందేహాలను ప్రత్యకంగా విని సమాదానాలు ఇచ్చారు. ప్రత్యేకంగా పిఎంకిసాన్, అన్న దాతసుఖీభ వ, సూక్ష్మపోషకాల సబ్సిడీ, వ్యవసాయ యాంత్రికరణ, పశుబీమా పాల ఉత్పత్తి పెంపు చర్యలువంటి పథకాల పై స్పష్టమైన సూచనలు చేశారు. శాస్త్రీయ వ్యవ సాయ పద్ధతులు అనుసరించడం సమయానుకూలంగా ఎరువులు పురుగు మందులు వినియోగించడం పంటల రక్షణ చర్యలను ముందుగా చేపట్టడం వల్ల దిగుబడులు పెరుగుతాయని ఆత్మప్రాజెక్టు డైరెక్టర్ పద్మలత, శాస్త్రవేత్త శశికళ తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున రైతులు పాల్గొన్నారు.

వ్యవసాయ అభివద్ధికే రైతన్న మీకోసం

రైతులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

కూడేరు, డిసెంబర్ 3 ప్రభాతవార్త

వ్యవసాయాన్ని మరింత అభివృద్ధి చేయడం ద్వారా రైతులు ఆర్థికంగా బలోపేతం అవుతారని దీనికోసం రైతన్న మీకోసం కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిందని డీపీఎం లక్ష్మినాయక్ అన్నారు. బుధవారం మండలంలోని పి.నారాయణపురం గ్రామంలో రైతన్న మీకోసం కార్యక్రమాన్ని వ్యవసాయాధికారి శుభకర్ ఆధ్వర్యంలో నిర్వహించగా ముఖ్య అతిథులుగా డీపీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రైతులు దేశ ఆరోగ్య ప్రయోజనాలను కాపాడేందుకు సాంప్రదాయ వ్యవసాయంపై ఆలోచన చేయాలన్నారు.

ప్రభుత్వం రైతులకు అవగాహన కల్పించే దిశగా రైతన్న మీకోసం కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా చేపట్టినట్లు తెలిపారు. వ్యవసాయ అధికారులు అభ్యుదయ రైతులను కలుపుకొని రైతుల ఇళ్లకు వెళ్లి సాగులో యాంత్రీకరణ వినియోగం వల్ల లాభం, పంట మార్పిడి, ఎరువులు అధికంగా వినియోగించడం వల్ల కలిగే నష్టాలు వంటి వాటిపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వం నుంచి మద్దతు ధర అంశాలను విపులీకరిస్తూ కార్యాచరణను రూపొందించడం జరిగిందని రైతులు అవగా హన చేసుకుని ఆచరణలో ఉంచాలని తెలిపారు. రైతుల సంక్షేమం కోసం ఒక యాప్‌ను కూడా అందుబాటులోకి తీసుకు రావడం జరిగిందని, మీ పంట ఎలా ఉంది, సమయా నుకూలంగా ఏయే చర్యలు తీసుకోవాలి, పండిన పంట ధరలు ఏ విధంగా ఉన్నాయి, వేసిన పంట ఎప్పుడు కోతకు వస్తుంది తదితర వివరాలతో పాటు జిల్లా వ్యవసా య అధికారి మొదలు గ్రామ వ్యవసాయ అధికారి వరకూ అందరి సెల్ ఫోన్ నెంబర్లతో సహా యాప్‌లో పొందు పర్చడం జరిగిందన్నారు. గ్రామాల్లో అధికారులు పర్యటించి రైతులకు వ్యవసాయ పరిస్థి తులపై అవగాహన కల్పించను న్నట్లు తెలిపారు. సమస్యలు ఉంటే తమ దృష్టి తీసుకొచ్చి పరి ష్కరించ ఎకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ అసిస్టెంట్లు రాజ్ కుమార్ జయప్రకాష్, సర్పంచ్ హనుమంతరెడ్డి, పంచా యతీ సెక్రెటరీ శ్వేత, తెలుగు దేశం పార్టీ లీడర్లు జె లక్ష్మన్న, ఓబులపతి, ముత్యాల రెడ్డి, ఎర్రిస్వా మిరెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, వన్నూరప్ప, కుళ్ళాయప్ప, ఎన్పి అక్కులన్న, లక్ష్మినారాయణ, గ్రామరైతులు పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం

కార్యక్రమాన్ని జ్యోతి వెలిగించి ప్రారం భిస్తున్న జిల్లా స్థాయి అధికారులు

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 3 ప్రభాతవార్త

అంతర్జాతీయ విభిన్న ప్రతిభా వంతుల దినోత్స వం-2025 డిసెంబర్ 3వ తేది రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశాల ప్రకారం, జిల్లా కలెక్టర్, అనంతపురం ఆధ్వర్యంలో బుధవారం ఎస్ఎస్‌బిఎన్ డిగ్రీ కళాశాలలో రుసా హాల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహార్ ముఖ్య అతిథిగా విచ్చేసి విభిన్న ప్రతిభా వంతులు ఎందులోను తీసిపోరని, వారికి ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలు అమలు జరుగుతున్నాయని తెలిపారు. న్యాయ సేవా సదన్ సెక్రటరీ రాజశేఖర్ మాట్లాడుతూ.. విభిన్న ప్రతిభావంతులకు ఉచిత న్యాయ సేవలను అందిస్తున్నామని అని తెలిపారు. జిల్లా రెవెన్యూ అధికారి మలోల వికలాంగులకు జిల్లా కలెక్టర్ ఆదేశాలతో విభిన్న ప్రతిభా వంతులకు ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదికను కలెక్టరేట్ ఆవరణలో ఏర్పాటు చేశామన్నారు. వీరిలో ఎంతో శక్తి, సామర్థ్యాలు ఉన్నాయని తెలిపారు.

ఇందుములంగా జి.అర్చన ప్రతి జిల్లా కార్యాలయంలో గ్రీవెన్స్ అధికారిని నియమించామని తెలిపారు. ఉమ్మడి అనంతపురము జిల్లా వాసి అయిన కుమారి దీపికా ఆధ్వర్యంలో మొదటి అంధ మహిళలలటి 20 క్రికెట్ ప్రపంచ కప్‌ను గెలిచి మన ఉమ్మడి జిల్లాకు గర్వకారణంగా నిలిచారని తెలిపారు. అలాగే సంఘాల నాయకులు వారికి రావాల్సిన రిజర్వేషన్ల గురిం చి అధికారుల ముందు చెప్పి వాటిని అమలు చేసే దిశగా కృషి చేయాలని కోరారు. మాకు ఇవ్వవలసిన రిజర్వేషన్ తప్పక పాటించాలని కోరారు. ఈ కార్యక్ర మంలో చదువుతున్న దివ్యాంగు లకు ల్యాప్ టాప్‌లు, ఆటల పోటీలలో గెలుపొందిన దివ్యాంగ విజేతలకు మెడల్స్, సర్టిఫికెట్లు డిఆర్ఓ, డిఎల్ఎస్ఎ వారిచే ప్రధానం చేసారు. ఈ కార్యక్రమ ంలో జి.అర్చన, సహాయ సంచాలకులు, విభిన్న ప్రతిభావంతులు వయో వృద్ధుల సంక్షేమ శాఖ, అనంతపురం జిల్లా, శైలజ, ప్రొజెక్టు డైరెక్టర్, డిఆర్ డిఎ, డిఎం, ఎపిఎస్ఆర్‌టిసి, అరుణ కుమారి, మహిళ శిశు సంక్షేమ శాఖ, విశ్వ జ్యోతి, ప్రాజెక్టు డైరెక్టర్, మెప్మా, శ్రీ రఫీ, ఆర్‌డిటి డైరెక్టర్, సీనియర్ న్యాయవాది శ్రీ హరి కుమార్, ఆర్ఎఎస్ఎస్, ట్రెడ్ స్కూల్స్ నిర్వాహకులు మరియు విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ సిబ్బంది, విభిన్న ప్రతిభావంతుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చెలరేగిన కర్ణాటక బ్యాట్స్‌మెన్ అక్షత్ ప్రభాకర్

- ఐదు వికెట్లు తీసి కర్ణాటకను దెబ్బతీసిన సిద్దు కార్తిక్‌రెడ్డి - డ్రా దిశగా ఆంధ్ర-కర్ణాటక టోర్నీ

ఐదు వికెట్లు తీసిన ఆంధ్రభౌలర్ సిద్దు కార్తిక్‌రెడ్డి

సెంచురీ సాధించిన కర్ణాటక బ్యాట్స్‌మెన్ అక్షత్ ప్రభాకర్

అనంతపురం సిటీ, డిసెంబర్ 3 ప్రభాతవార్త

ఆర్డిటి క్రీడా మైదానం వేదికగా జరుగుతున్న బిసిసిఐ కూచ్ బెహార్ టోర్నీ అండర్-19మ్యాచ్ డ్రా దిశగా కొనసాగుతోంది. ఆంధ్ర క్రికెట్ అసోషియేషన్, కర్ణాటక స్టేట్ క్రికెట్ అసోషియేషన్ మధ్య జరుగుతున్న 3వ రోజు మ్యాచ్‌లో కర్ణాటక జట్టు 392 పరుగులకు ఆల్ ఔట్ అయింది. 2వ రోజు టాప్ ఆర్డిర్ వికెట్లు కోల్పోయి 176/5 కోల్పోయిన దిశలో బుధవారం 3వ రోజు ఆటను ప్రారంభించిన కర్ణాటక జట్టు లోయర్ ఆర్డర్ బ్యాట్స్‌మెన్‌ల అక్షత్ ప్రభాకర్ 200ల బాల్స్‌కి 11 ఫోర్లు, 3 సిక్సర్లతో 112 పరుగులు సాధించగా అతనికి తోడుగా బ్యాన్ హరెమత్ ఐదు ఫోర్లు, ఒక సిక్సర్‌తో 47పరుగులు సాధించారు. అద్భుతమైన బ్యాటింగ్‌తో లోయర్ ఆర్డర్ రాణించడంతో 392 పరుగులకు కర్ణాటక జట్టు ఆల్ ఔట్ అయింది. కర్ణాటక జట్టులో బ్యాట్స్‌మెన్‌లు చెలరేగుతున్న సమయంలో ఆంధ్ర భౌలర్ సిద్దుకార్తిక్‌రెడ్డి ఐదు వికెట్లు తీసి ఆంధ్ర జట్టును ఆదుకున్నాడు. రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన ఆంధ్రజట్టు 36 పరుగులు సాధించి రెండు వికెట్లు కోల్పోయింది. ఆంధ్ర-కర్ణాటక జట్టు మద్య జరుగుతున్న మ్యాచ్ డ్రా దిశగా కొనసాగుతోంది. ఏడిసిఎ కార్యదర్శి యుగంధర్‌రెడ్డి, కౌన్సిలర్ అన్సర్‌ఖాన్, మాజీ కార్యదర్శి భీమలింగారెడ్డి, పీడియెటర్ మధు ఆచారి, పివి చంద్రమోహన్‌రెడ్డి, చర్మాస్‌వలి, ఇనాయతుల్లా తదితరులు మ్యాచ్‌ను పరిశీలించారు.

ఫలించిన అర్జున్ ఎమ్మెల్యే దగ్గుపాటి కృషి

మొదటి రోడ్డు కాశీ విశ్వేశ్వర, కోదండ రామాలయానికి రూ.3.60 కోట్లు మంజూరు

ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఫైల్ ఫోటో

అనంతపురం డిసెంబర్ 3 ప్రభాతవార్త

అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కృషి ఫలించింది. నగరంలోని మొదటి రోడ్డులో ఉన్న శ్రీ కాశీవిశ్వేశ్వరకోదండరామ స్వామి ఆలయ పునర్నిర్మాణానికి రూ.3.60కోట్ల దేవాదాయశాఖ బుధవారం ఒక ప్రకటనలో మంజూరు చేసిందన్నాడు . గతంలో మంత్రి ఆనం రామనారా యణ రెడ్డికి లేఖ పంపానని, జిల్లాలో అత్యంత ప్రాముఖ్యత కల్గిన ఈ ఆలయం పునర్నిర్మాణం చేపట్టాలని కోరిన విషయం తెలిసిందే. పురాత నమైన ఈ ఆలయానికి జిల్లా వ్యాప్తంగా ఉన్న భక్తులు తరలివస్తుంటారు. ఈ నేపథ్యం లో ఆలయ పునర్నిర్మాణం చేయాలన్న కోరిక భక్తుల్లో కూడా ఉంది. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే దగ్గుపాటి దేవదాయ శాఖ దృష్టికి ఈ అంశాన్ని పలు సార్లు తీసుకెళ్లినట్లు తెలిపారు. గత అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో ఎమ్మె ల్యే దగ్గుపాటి మంత్రి ఛాంబర్ కు వెళ్లి వినతి పత్రం అందజేసిన విషయం తెలిసిందే. దీనిపై మంత్రి ఆనం రామనారాయణరెడ్డి సానుకూలం గా స్పందించి.. ఆలయానికి నిధులు ఇస్తామని హామీ ఇచ్చిన ప్రకారం ప్రభుత్వము తరపునరూ.3.60కోట్లు మంజూరు చేసిందన్నాడు. మిగిలిన 20శాతం నిధులు విరాళాల ద్వారా ప్రజలు అందించాలని తెలిపాడు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, దేవాదాయ శాఖ మంత్రి ఆనం కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. భక్తుల అభిప్రాయాలను గౌరవించి.. ఆలయ నిర్మాణానికి సహకరించినందుకు ధన్యవాద ములు తెలిపారు. త్వరలోనే ఆలయ పునర్ని ర్మాణ పనులు ప్రారం భమవుతాయని.. జిల్లాలోనే ఈ ఆలయాన్ని అద్భుతంగా నిర్మిస్తామని ఎమ్మెల్యే దగ్గుపాటి తెలిపాడు.

విభిన్న ప్రతిభావంతులకు అండగా ఉంటాం - శాప్ డైరెక్టర్ బొమ్మినేని శివ

సర్టిఫికెట్లను అందుకుంటున్న క్రీడాకారులు

అనంతపురం సిటీ, డిసెంబర్ 3 ప్రభాతవార్త

విభిన్న ప్రతిభావంతులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని శాప్ రాష్ట్ర డైరెక్టర్ బొమ్మినేని శివ పేర్కొన్నారు. విభిన్న ప్రతిభావంతుల దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా క్రీడల అభివృద్ధి సంస్థ ఆధ్వ ర్యంలో నిర్వహించిన క్రీడా పోటీలలో ప్రతిభ కనబర్చిన క్రీడాకారులకు బహుమ

04ATP03FF_04ATP03FF.qxd 03-12-2025 PM 11:34 Page 1

వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చాలన్నదే ప్రభుత్వ ధ్యేయం

- ప్రతి ఎకరాకు నీరు అందించేలా ముఖ్యమంత్రి చంద్రబాబు అడుగులు డ్రిప్ ఇరిగేషన్ ద్వారా పంటలు సాగు చేసుకోండి జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

నల్లమాడ డిసెంబర్ 03, ప్రభాతవార్త,

వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, స్థానిక ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డిలు అన్నారు. నల్ల మాడ మండల కేంద్రంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో బుధవారం ప్రభుత్వం నిర్వహించిన రైతన్న మీకోసం కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ తో కలసి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఎన్నికలకు ముందు రైతులకు ఇచ్చిన హామీ మేరకు అన్నదాత సుఖీభవ పిఎం కిసాన్ పథకం ద్వారా ప్రతి ఏటా 20,000 మంజూరులో భాగంగా ఇప్పటికే రెండు విడుదలగా 46 లక్షల 85 వేల మంది రైతులకు 6,310 కోట్లు వారి ఖాతాల్లో జమ అయిందని తెలిపారు. సత్య సాయి జిల్లాలో 2 లక్షల 65 వేల మంది రైతులకు రూ.178.76 కోట్లు రైతు ఖాతాలో జమ చేయడం జరిగింది అన్నారు.

పుట్టపర్తి నియోజకవర్గంలో 44,348 రైతులకు రూ.62.87 కోట్లు రైతుల ఖాతాలో డబ్బులు జమ చేసినట్లు తెలిపారు. నల్లమాడ మండలంలోనే 16652 మంది రైతులకు రూ.11కోట్ల 66 లక్షలు రైతు ఖాతాలకు ప్రభుత్వం జమ చేసినట్లు వెల్లడించారు. మనది వ్యవసాయాధారిత దేశమని సుమారు 60 శాతం మంది రైతులు వీటిపై ఆధారపడి జీవిస్తున్నాం ని అన్నారు. రైతులు ఎదుర్కొంటున్న సంక్షోభాన్ని అధిగమించడానికి రాష్ట్రంలో వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చాలన్న ఉద్దేశ్యంతో రైతున్నా మీ కోసం కార్యక్రమం ద్వారా పంచ సూత్రాల కార్యక్రమాన్ని తీసుకొచ్చారని గుర్తు చేశారు. ఇందులో నీటి భద్రత ,డిమాండ్ ఆధారిత పంటలు ,అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వం నుంచి మద్దతు వంటి వాటిపై ప్రభుత్వం దృశ్య సాధించి దేశానికి రైతే రాజు చేయాలనే సంకల్పం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలన సాగుతోందన్నారు. అదేవిధంగా వ్యవసాయంలో రైతుకు పంట ఖర్చులు తగ్గించే విధంగా నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రతి మండలానికి ఒక డ్రోన్ సౌకర్యం తో పంటలకు మందు పిచికారి ఎరువులు వేసే పద్ధతిని తీసుకొచ్చారన్నారు. ప్రతి రైతు ఈక్రాప్ తప్పనిసరిగా చేసుకోవాలని పంట నష్టపోతే బీమా పరిహారం పొందే అవకాశం ఉందన్నారు. జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ మాట్లాడుతూ వ్యవసాయాన్ని పండుగ చేయాలనే ఉద్దేశంతో ఈ ప్రభుత్వం రైత న్న మీకోసం కార్యక్రమాన్ని చేపట్టి పంచ సూత్రాలను అమ లు చేస్తోందని తెలిపారు. రైతు లు నీటిని పొదుపుగా వాడు కొని బంగారు పంటలు పండిం చుకోవాలని సూచించారు. ముఖ్యంగా ప్రభుత్వం రాయి తీతో అందించే డ్రిప్పు స్ప్రింకర్లు తో బిందు సేద్యాన్ని అలవాటు చేసుకుని సేంద్రీయ పద్ధతుల్లో కాలానికి తగిన డిమాండు ఉన్న పంటలు సాగు చేసుకోవాలని కోరారు. రైతు ఆదాయాన్ని రెట్టింపు చేయాలనే ఉద్దేశంతో ముఖ్య మంత్రి చంద్ర బా బునాయుడు స్వర్ణాంధ్రప్రదేశ్ దిశగా అడుగులు వేస్తూ సుపరి పాలన సాగి స్తున్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో సత్యసాయి జిల్లాలో పీఎం ధన ధ్యాన కృషి యోజన పథకాన్ని తీసుకొచ్చి ఆధునిక సాంకేతిక పద్ధతుల్లో పంట సాగు రైతులకు మేలైన దిగుబడులు సాధించే విధంగా శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న నూతన సాంకేతిక విధానాన్ని అలవాటు చేసుకోవాలని అధిక పంట దిగుబడి సాధించేలా రైతులు ముందుకు రావాలని కోరారు. 2029 నాటికి రాష్ట్రంలో 15 జిడిపి అభివృద్ధి సాధించేలా ము ఖ్యమంత్రి చంద్రబాబు సంకల్పంగా పెట్టుకున్నారని అందుకు తగిన విధంగా నీటి యాజమాన్య పద్ధతులు నీటి కుంటలు చెరువులు రిపేరి ,చెక్ డాములు నిర్మాణ చేపట్టుకోవాలని సూచించారు. అంతేకాకుండా పంటల్లో అంతర్ పంటలు కూరగాయల సాగు డ్రిప్ ఇరిగేషన్ ద్వారా అధిక ఆదా యాన్ని పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ రాష్ట్ర డైరెక్టర్ పత్తి చంద్రశేఖర్, కొత్తచెరువు మార్కెట్ యార్డ్ చైర్మన్ పూల శివప్రసాద్, సర్పంచ్ భారతి , సింగిల్ విండో అధ్యక్షులు రమణారెడ్డి ,టిడిపి కన్వీనర్ శివశంకర్, బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శరత్ కుమార్ రెడ్డి ,జిల్లా వ్యవసాయ అధికారి రాము నాయక్ పశుసంవర్ధక అధికారి సుబదాస్ , ఉద్యానవనధికారి చంద్రశేఖర్, ఏపీఎంఐపి అధికారి సుదర్శన్ సిరికల్చర్, తహసిల్దార్ మనోజ్ కుమార్ ఎంపీడీవో శ్రీనివాసులు, నాయకులు బుట్టి నాగభూషణ్ నాయుడు, మార్కెట్ డైరెక్టర మనీ,కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ శ్యాం ప్రసాద్, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

లాభసాటి వ్యవసాయం కూటం ధ్యేయం : ఎమ్మెల్యే కాలవ

డి.హిరెహాళ్ డిసెంబరు 3 ప్రభాతవార్త

వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చి రైతు కుటుంబాలు ఆర్థికంగా బలం చేకూర్చడమే కూటమి ప్రభుత్వం ధ్యేయమని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. బుధవారం డి హీరేహాల్ మండలం మురడి గ్రామంలో మండల కన్వీనర్ పాటిల్ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన రైతన్న మీకోసం కార్యక్రమంలో మురడి ఎంపీటీసీ గంగాధర తో కలసి ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో వ్యవసాయ అనుబంధ విభాగాలకు చెందిన అధికారులు, తెలుగుదేశం పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, రైతుల సమక్షంలో గ్రామస్థాయి ప్రణాళిక కార్యక్ర మం నిర్వహించారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆర్థికంగా ఏ ఉద్యోగి, వృత్తిదారుడికి తీసిపోని విధంగా రైతులు ఎదగాలన్నది ముఖ్య మంత్రి చంద్రబాబు సంకల్పమని ఎమ్మెల్యే తెలిపారు. రైతులకు ప్రతి దశలో ను అండగా ఉంటూ మెరుగైన పంట ఉత్పత్తుల సాధనకు కృషి చేస్తూ పంట దిగుబడులకు మద్దతు ధర లభించేలా కనీస మద్దతు ధరపై ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తుందన్నారు. రైతు ఉత్పత్తుల్లో కనీసం 25 శాతం అయినా ప్రభుత్వం ద్వారా కొనుగోలు జరిగేలా చూడాలని కేంద్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారని ప్రధానమంత్రి ఆశీస్సులతో కేంద్రం సాను కూలంగా స్పందిస్తుందని ఆశిస్తున్నామని ఎమ్మెల్యే చెప్పారు. రాయలసీమ ప్రాంతాన్ని హార్టికల్చర్ హబ్‌గా మార్చాలన్న ముఖ్యమంత్రి ఆశయానికి అనుగుణంగా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందన్నారు. పూర్ణోదయ కార్యక్రమం ద్వారా పండ్లతోటల పెంపకాన్ని విస్తృత పరచటానికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.

రాబోయే ఐదారేళ్లలో రూ.23 నుంచి రూ. 25 వేల కోట్లు ఇందుకోసం వెచ్చించనున్నట్లు తెలిపారు. వ్యవసాయ దిగుబడుల పెంపు, పండ్ల తోటల పెంపకం, సాగునీటి వనరుల కల్పనకు ఇందులో ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలను మన ప్రాంతాభివృద్ధికి ఉపయోగించుకోవడంపై తాను దృష్టి సారిం చామన్నారు. రాయదుర్గం నియోజకవర్గ పరిధిలోని భైరవాణితిప్ప ప్రాజెక్ట్ నుండి నియోజకవర్గ పరిధిలో 58 చెరువులకు నీరు అందించేలా రూ.600 కోట్లతో ఓ ప్రణాళిక రూపొందించామన్నారు. ఆయా చెరువుల కింద పండ్ల తోటల పెంపకానికి ప్రాధాన్యత ఇవ్వాలని సంకల్పించామన్నారు. రైతుల మనోభావాలకు అనుగుణంగా వారికి ఉపయోగపడే విధంగా భవిష్యత్తు కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందన్నారు. అందుకు అనుగుణంగా ప్రభు త్వం చర్యలు తీసుకోబోతోం దన్నారు. ఐదేళ్ల జగన్ ప్రభుత్వంలో కేంద్ర ప్రయోజిత కార్యక్రమాలన్నీ నిర్వీర్య మయ్యాయని ఆవేదన వ్యక్తపరిచారు. కేంద్రం ఇచ్చిన విధులను ఇతర అవసరా లకు జగన్ ప్రభుత్వం వాడేసి రైతులను తీవ్రంగా మోసగిం చిందన్నారు. చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అప్పట్లో రద్దయిన కేంద్ర ప్రాయో జిత కార్యక్రమాలను కొనసాగించడానికి ప్రయత్నం చేస్తున్నామన్నారు. ముఖ్యంగా సూక్ష్మ నీటి సాగుపై (డ్రిప్ విని యోగం) రాయితీలను తిరిగి పునరుద్ధరించడం జరిగిందన్నారు. ఐదు ఎకరా లకు పరిమితమైన డ్రిప్ సబ్సిడీని పది ఎకరాలకు ముఖ్యమంత్రి విస్తరింప చేశారన్నారు. దాంతో వేలాది మంది ఈ సౌకర్యాన్ని ఉపయో గించుకోగలుగుతున్నారన్నారు. రాయదుర్గం నియోజకవర్గ పరిధిలోనే రూ. 40కోట్ల విలువైన డ్రిప్ పరికరాలు సబ్సిడీపై రైతులకు పంపిణీ చేయడం జరిగిందన్నారు. అన్నదాత సుఖీభవ కింద రెండు విడతల్లో సుమారు 42,000 మంది రైతులకు రూ.58 కోట్ల సాయం అందించామన్నారు. రైతులకు ప్రతి అడుగులోనూ ప్రభుత్వం అండగా నిలుస్తూ ఆర్థికంగా నిరదొక్కు కోడానికి శక్తివంచన లేకుండా పనిచేస్తుం దన్నా రు. గ్రామీణ ప్రాంతాల్లో సిమెంట్ రహదారులు, గోకులం షెడ్లు, ఇతరత్న మోలిక సదు పాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నా మన్నారు. నాబార్డ్, ఎన్ఆర్ఈ జీఎస్, పీఎం జిఎస్ఐ ఇతరత్రా మార్గాల్లో నిధులు సమీకరించి రహదారులు నిర్మాణానికి, మరమ్మత్తు పనులకు వినియోగిస్తు న్నామన్నారు. మురడి నుండి తమ్మెపల్లి వరకు రూ.70 లక్షలతో రెండు కిలోమీటర్ల రహ దారిని ఏర్పాటు చేయించామన్నారు. అలాగే పట్టణ ప్రాం తాల్లో కూడా మౌలిక వసతుల కల్పనకు, ఇతరత్రా సౌకర్యాలను సమకూర్చున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్ర మాలతో ప్రజల్లో సంతృప్తి వ్యక్తం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జెడిఎ ఉమామహే శ్వరమ్మ, రాయదుర్గం ఏడిఏ పద్మజ, డి ఈ సుధాకర్ నాయక్, ఎంఐఓ లక్ష్మీనా రాయణ, తహసిల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీవో దాస్ నాయక్, ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి, రైతులు, తెలుగుదేశం శ్రేణులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాలవ

నాబార్డ్ నిధులతో నిర్మించిన రహ దారిని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాలవ

వికలాంగుల సమస్యలకు వైసిపి అండగా ఉంటుంది

- వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత - వైసిపి జిల్లా కార్యాలయంలో ఘనంగా ప్రపంచ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవ వేడుకలు

అనంతపురం సిటీ, డిసెంబర్ 3 ప్రభాతవార్త

వికలాంగులకు ఏ కష్టం వచ్చినా వైఎస్ఆర్‌సిపి అండగా ఉంటుందని ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. ప్రపంచ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా వైసిపి కార్యాలయంలో కేక్ కటింగ్ నిర్వహించి ఘనంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డితో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా వైసిపి వికలాంగుల విభాగం జిల్లా అధ్యక్షులు ఉపేంద్రగౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ రాజేష్, అర్బన్ అధ్యక్షులు కాలేశా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేక్‌ను కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. వికలాంగత్వం ప్రతిభకు అడ్డంకి కారాదని సూచించారు. మాజీ కేంద్ర మంత్రి జైపాల్‌రెడ్డి రాష్ట్రం నుంచి వికలాంగత్వం ఉన్నప్పటికీ ఉత్తమ పార్లమెం టేయన్‌గా దేశానికి అత్యుత్తమ సేవలు అందించడంతోపాటు అత్యున్నత పదవులను అధిరోహించారని, అలాంటి వారిని ఆదర్శంగా తీసుకుని రాజకీయంగా ఎదగాలని ఆకాంక్షించారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి వికలాంగుల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత ఇచ్చారన్నారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే వికలాంగులు దొంగ పింఛన్లు పొందుతున్నారంటూ చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ప్రభుత్వం వారి పింఛన్లు తొలగిస్తే సంగటితంగా వికలాంగులు చేసిన పోరాటం స్ఫూర్తిగా నిలిచిందని కొనియాడారు. మీ పోరాటాలకు వైసిపి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. మాజీ ఎమ్మె ల్యే విశ్వేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ.. సమాజ సేవలో వికలాంగుల పాత్ర ఎంతో ఉందన్నారు. వారి లోని ప్రతిభను చైతన్యాన్ని హర్షి స్తున్నామని పేర్కొన్నారు. వారికి ఏ కష్టం వచ్చినా పార్టీ పరంగా ను, వ్యక్తిగతంగాను అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైసిపి వికలా ంగుల విభాగం నేతలు వీరాపురం ఎంపిటిసి ఆంజినేయులు, భరత్‌కుమార్, సాకే ఆంజినేయులు, ధనుస్వామి, బెనకల్లు రామాంజినేయులు, ఫకృద్దీన్, శ్రీనివాసులు, నారాయణస్వామి, రాష్ట్ర రజకాభివృద్ధి సంస్థ మాజీ అధ్యక్షులు మీసాల రంగన్న, వైసిపి నగరాధ్యక్షులు చింత సోమశేఖర్‌రెడ్డి, వైసిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వెన్నం శివారెడ్డి, నాగేంద్రలతోపాటు వైసిపి జిల్లా అధికార ప్రతినిధి వీరన్న, క్రిస్టియన్ సెల్ రాష్ట్ర కార్యదర్శి జాన్ విజయ్‌కుమార్, బూత్ కమిటీ విభాగం జిల్లా అధ్యక్షులు ఎద్దుల అమర్‌నాథ్‌రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాధకృష్ణ, కార్పొరేటర్ శ్రీ నివాసులు తదితరులు పాల్గొన్నారు.

కేక్ కట్ చేస్తున్న వైసిపి జిల్లాల అధ్యక్షులు అనంత

నీటి ప్రాజెక్టులను వేగవంతంగా పూర్తి చేయండి : జిల్లా కలెక్టర్ ఏ శ్యాం ప్రసాద్

శ్రీ సత్య సాయి జిల్లా, డిసెంబర్ 03, ప్రభాతవార్త ప్రతినిధి:

జిల్లాలో చేపట్టిన చిన్న, మధ్యతరహా నీటి ప్రాజెక్టులు పనులను వేగవంతంగా పూర్తి చేయాలని చిన్న నీటిపారుదల మరియు హెచ్ఎన్ఎస్ఎస్ ఇంజనీరింగ్ అధికారులను జిల్లా కలెక్టర్ ఏ శ్యాం ప్రసాద్ ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్లోని సమావేశ హాలులో చిన్న నీటిపారుదల మరియు హెచ్ఎన్ఎస్ఎస్ ఇంజనీరింగ్ అధికారులతో పిపిటి ద్వారా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అత్యంత వర్షాభావం ఎదుర్కొంటున్న శ్రీ సత్య సాయి జిల్లాలో చేపట్టిన నీటి ప్రాజెక్టు పనులను త్వరితగతిన పూర్తి చేసుకోవడం ద్వారా జిల్లాను సస్యశ్యామలం చేసుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా నీటి ప్రాజెక్టుల పనులను త్వరితగతిని పూర్తి చేసేందుకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు.

కలెక్టర్ ప్రశ్నలకు బదులుగా చిన్న నీటిపారుదల శాఖ ఎస్ఈ విశ్వనాథ రెడ్డి మాట్లాడుతూ.. 1186 చిన్న నీటి చెరువుల సామర్థం 15.32 టీఎంసీలని, ఇందులో 680 చెరువులలో మొత్తంగా 5.702 టీఎంసీల నీరు ఉందని వివరించారు. ఇందులో వంద శాతం 160 చెరువులు, 75 శాతం 62, 50 శాతం 160, 25 శాతం 298 చెరువులలో నీరు ఉందన్నారు. భవిష్యత్తులో మిగిలిన 5006 చెరువులలో నీటిని నింపడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు పేర్కొన్నారు. మధ్యతరహ నీటిఎ్రారుదల ప్రాజెక్టులకు సంబంధించి ముదిగుబ్బ మండలంలోని యోగివేమన ప్రాజెక్టులో పూర్తి సామర్థం మేరకు 0.8 టీఎంసీ నీరు ఉందని, రామగిరి మండలం అప్పర్ పెన్నార్ ప్రాజెక్టులో 0.01 టీఎంసీ నీరు ఉన్నట్లు వివరించారు. రూ.3.39 కోట్ల ఖర్చుతో 198 చెరువులకు సంబంధించిన పనులు చేపట్టగా, ఇందులో 85 పనులను నీటి సంఘాల సంస్థలకు ఇచ్చినట్లు పేర్కొన్నారు. చేపట్టిన 198 పనులలో 31 పూర్తి చేశారని, ఏడు ప్రగతిలో ఉన్నాయన్నారు, మిగిలినవి టెండర్ దశలో ఉన్నట్లు వివరించారు. అలాగే ప్రధానమంత్రి కృషి సంచాయ యోజన కింద మరమ్మత్తు, పునరుద్ధరణ మరియు పునర్నిర్మాణం కొరకు కేంద్రం 60 శాతం, 40 శాతం రాష్ట్రం వాటా నిధులతో అవసరమైన పనులు చేపట్టుటకు సమగ్ర ప్రతిపాదన లను తయారు చేస్తున్నట్లు వివరించారు. అదేవిధంగా 20039 చెరువులు కుంటల మరమ్మత్తులలో భాగంగా రూ.209.40 కోట్లతో సమగ్ర ప్రణాళికలు తయారు చేస్తున్నట్లు కూడా వివరించారు. సమావేశంలో హెచ్ఎన్ ఎస్ఎస్ ఈఈ రాజ్యవరాప్ కుమార్ మాట్లాడుతూ హెచ్ఎన్ ఎస్ఎస్ ద్వారా 183 చెరువులకు గాను 5.08 టీఎంసీ నీరు అవసరం అవుతుందని, ఇప్పటివరకు 60 చెరువులలో 3.10 టీఎంసీ నీరు నింపి నట్లు పేర్కొన్నారు. త్వరలో 31 ట్యాంకులలో 2.2 టీఎంసీ నీరు ఇవ్వడం జరుగుతుందన్నారు. అలా గే 86 ట్యాంకులు నింపడానికి అవసరమైన 3 టీఎంసీల నీరు ఇవ్వడానికి కూడా అనుమతులు కొరకు ప్రతిపాదించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా గుడిపల్లి రిజర్వాయర్ నిమిత్తం చేపట్టిన పనుల ప్రగతిపై కలెక్టర్కు వివరించి ప్రతిపాదన సమర్పించినట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో హెచ్ఎన్ఎస్ఎస్ ఈఈలు మురళి శ్రీనివా సులు, డీఈలు ప్రసాదరావు, రెడ్డప్ప, మైనర్ ఇరిగేషన్ డిఈ గంగాద్రి, సిపిఓ విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్

రైతు అభివృద్ధి సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం - ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

శింగనమల, డిసెంబర్ 3 ప్రభాతవార్త

రైతు అభివృద్ధి సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో రైతన్న మీకోసం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో రైతులకు అనేక సంక్షేమ పథకాలను అమలు చయడం జరిగిందని, ముఖ్యంగా రైతులకు డ్రిప్ ఇరిగేషన్ కొరకు డ్రిప్ పైపులు, సబ్సిడి ద్వారా అందించారని, గత ప్రభుత్వం లో రైతులకు డ్రిప్ సబ్సిడిని ఆపేశారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఎస్సీ రైతులకు 100 శాతం సబ్సిడితో, అలాగే ఇతర రైతులకు 90శాతం సబ్సిడితో డ్రిప్ ఇరిగేషన్ పనిముట్లను అందించినట్లు ఆమె తెలిపారు.

ఆధునిక పనిముట్లు డ్రోన్లతో వ్యవసాయంలో ఉపయోగిస్తూ వ్యవసాయాన్ని ఆధునీకరణ చేసిన ఘనత తమ నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి దక్కుతుందన్నారు. అన్నదాత సుఖీభవ- పిఎం కిసాన్ పథకం కింద 46,85,838 మంది రైతుల ఖాతాలకు 6.310 కోట్ల రూపాయలు జమా చేయడం జరిగిందన్నారు. గత ప్రభుత్వంలో సాగునీటి కాలువలు నిర్లక్ష్యానికి గురయ్యాయని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కోట్ల రూపాయలతో మిడ్ పెన్నార్ డ్యాం గేట్లు మరమ్మత్తు, సిమెంట్ కాంక్రీట్ పనులు, కాలువల్లో వ్యర్థాలను, బండరాళ్లను తొలగించి రైతులకు సాగునీటిని ఆయకట్టు వరకు అందించడం జరిగిందన్నారు. ముఖ్యంగా కాలువల్లో పూడిక తీత, సకాలంలో నీటి విడుదల నదుల అనుసంధానం ద్వారా ప్రతి ఎకరాకు సాగునీటి విధానంతో రైతు సేవలో కూటమి ప్రభుత్వం శరవేగంగా కృషి చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్‌యార్డు చైర్మన్ దండు శ్రీనివాసులు, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి డేగల కృష్ణమూర్తి, మండల కన్వీనర్ మారుతినాయుడు, నాయీబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ ఎం.ఆదినారాయణ, ఆయకట్టు సంఘం అధ్యక్షులు సత్యనారాయణ, టిడిపి సీనియర్ నాయకులు లాయర్ ఈశ్వర్‌రెడ్డి, బిజెపి మండల కన్వీనర్ బొమ్మన ఓబిరెడ్డి, రైతు సంఘం నాయకుడు వెంకటేశ్వర నాయుడు, ఎండిఓ భాస్కర్, డిప్యూటీ ఎంపిడిఓ విజయ్‌కుమార్, ట్రాన్స్‌కో ఏఈ సుదర్శన్‌రెడ్డి, ఏఓ అన్వేష్‌కుమార్, హార్టికల్చర్ అధికారి శైలజా, వ్యవసాయశాస్త్ర వేత్త మల్లేశ్వరి, తాడిపత్రి వ్యవసాయ శాఖ ఏడి రవికుమార్, వెలుగు ఏపిఎం ఈశ్వరయ్య, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ, ఎంఈఓ నరసింహరాజు, మాసుల్ చంద్రమోహన్, టిఎన్ఎస్ఎఫ్ బండి పరుశురామ్, పశువైద్యాధికారి కిరణ్‌కుమార్‌రెడ్డి, చిన్న జలాలపురం సుధాకర్, మట్లగొంది అనిల్‌కుమార్, బండమీదపల్లి చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

నాగళి పట్టుకున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

రైతన్న మీకోసం కార్యక్రమానికి హాజరైన రైతులు

అద్భుత రీతిలో నిర్మిస్తున్న అయ్యప్ప ఆలయం

హిందూపురం డిసెంబర్ 3 ప్రభాతవార్త

కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం నిర్మాణం పనులు పట్టణంలోని పరిగి బస్టాండ్ బాపూజీ నగర్ ప్రాంతంలో శరవేగంగా జరుగుతున్నాయి. శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి సన్నిధాన కమిటీ నిర్వాహకులు జనసేన నాయకులు చక్రవర్తి(చక్రి), కుమార్, బాపూజీ నగర్ కమిటీ సంయుక్త కృషితో ఆలయ నిర్మాణ పనులు ఊపందుకున్నాయి. ఎన్నో ఏళ్లుగా అయ్యప్ప మాలధార భక్తులకు అయ్యప్ప ఆలయం లేకపోవడంతో ఈ ప్రాంతంలో రేకల షెడ్డు వేసుకొని భజనలు చేయడం అక్కడే నిద్రించడం చేస్తున్నారు. మాలధారణ చేసిన భక్తులకు ఎంతో సౌకర్యంగా ఉంటుందని భావించి దేవాలయం నిర్మాణానికి కమిటీ శ్రీకారం చుట్టారు. ఇప్పటికే 10 లక్షల రూపాయల పైగా వ్యయంతో గర్భగుడి, ప్రహరీ గోడ నిర్మాణం పనులు జరుగు తున్నాయి. ఇంకా నిర్మాణ పనుల కోసం రూ. 20 లక్షలు పైగా ఖర్చు అవుతుందని నిర్వాహకులు అంచనా వేస్తున్నారు. ఎక్కడ రాజీ పడకుండా అద్భుత రీతిలో ఆలయాన్ని నిర్మించాలని మహా సంకల్పంతో నిర్వాహకులు ముందుకు వెళ్తున్నారు. హిందూపురం ప్రాంతంలో 8 చోట్ల అయ్యప్ప ఆలయాలు ఉన్నాయి. అయినప్పటికీ పరిగి బస్టాండ్ ప్రాంతంలో నిర్మిస్తున్న ఈ దేవాలయం వల్ల ఇక్కడి వారికే కాకుండా ఇతర ప్రాంతాల నుంచి నిత్యం హిందూపురానికి వచ్చే అయ్యప్ప భక్తులకు కూడా ఈ ఆల యం సౌకర్యంగా ఉంటుందని కమిటీ ప్రతినిధులు పేర్కొంటున్నారు. జీవి తంలో ఎంత సంపాదించామన్నది ముఖ్యం కాదు.. ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాలతో మానవ జన్మను ఎంతమంది సార్థకం చేసుకున్నారనేది కూడా శాశ్వతంగా నిలిచిపోతుంది. ఈ దేవాలయం నిర్మాణ పనులకు దాతలు మరింతమంది ముందుకు వచ్చి ఆర్థికంగా సహకరించాలని కమిటీ ప్రతినిధులు కోరుతున్నారు.

పనులు పర్యవేక్షిస్తున్న చక్రవర్తి

అయ్యప్ప స్వామి

మంత్రి సవిత ఆదేశాల మేరకు చోలే మర్రి పంచాయతీలో భూమి పూజ

- దశాబ్దలకల నెరవేరిన వేళ పంచాయతీ ప్రజల తరపున మంత్రి సవితకు - ధన్యవాదాలు తెలియజేసిన ఈ జనార్ధన్

రొద్దం. డిసెంబర్ 3 ప్రభాతవార్త.

ఎన్నో దశాబ్దాల కలను ఈ రోజున బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత ఆదేశానుసారం మండల నాయకులు ఆధ్వర్యంలో నెరవేరబోతున్నందుకు పంచాయతీ ప్రజల తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నామని సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమంలో సర్పంచ్ ఈ జనార్ధన్ తెలియజేశాడు.

ఈ సందర్భంగా చోలే మరి చెరువు కట్ట కింద 14 లక్షల రూపాయల నిధులతో రోడ్డు నిర్మాణ గుబ్బరంపల్లి గ్రామంలో తొమ్మిది లక్షల రూపాయలతో సీసీ రోడ్డు పనుల